నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
బుధవారం | ఏప్రిల్ 3, 2024 | www.navatelangana.com

అనుమతి లేకుండా ఆసుపత్రులు నిర్వహిస్తే చర్యలు : డిప్యూటీ డీఎంహెచ్ఓ



నవతెలంగాణ-వరంగల్

అనుమతి లేకుండా ఆస్పత్రులు నిర్వహిస్తే కఠిన మైన చర్యలు తప్పవని డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ గోపాలరావు అన్నారు. డీఎంహెచ్ఓ ఆదేశాల మేరకు డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ గోపాల్‌రావు, బృందం వరంగల్ జిల్లాలో మంగవారం ప్రైవేట్ హాస్పిటల్ మాధవ హాస్పిటల్, విబి హాస్పిటల్, సన్‌షైన్ హాస్పిటల్ తనిఖీలు చేశారు. జిల్లాలో ప్రైవేట్ హాస్పిటల్, స్కానింగ్ సెంటర్స్ ల్యాబ్‌లు వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో నమోదు చేసుకొని అనుమతి పొందిన తర్వాతనే నిర్వహించుకోవాలన్నారు. ఎవరైనా గర్భస్థపిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, అనవసరమైన అబార్షన్లు చేసినా, సి సెక్షన్ ఆపరేషన్లు చేసినా వారిపైన చట్టరీత్యా చర్యలు ఉంటాయని తెలిపారు. ప్రైవే టు ఆసుపత్రిని నిర్వహించాలంటే ప్రభుత్వం క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం అన్ని అనుమతులు పొంది ఉండాలన్నారు.

ఎవరైనా అతిక్రమించి అనుమతులు పొందకుండా నిర్వహించి నట్లయితే వారి హాస్పిటల్ సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డి, కంప్యూటర్స్ వెంకటేశ్వర్లు, నాగరాజులు పాల్గొన్నారు.

ఈనెల 8 నుండి 20 వరకు ఎస్ఏ 2 పరీక్షలు

- జిల్లా విద్యాశాఖ అధికారి డీ.వాసంతి



నవతెలంగాణ-వరంగల్

1వ, తరగతి నుండి 9వ తరగతుల వరకు సమిట్ అసెస్మెంట్ -2 పరీక్షలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారంగా నిర్వహించ బడతాయని జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి వెల్లడించారు. ఈ పరీక్షలను ఇచ్చిన రివైజ్డ్ షెడ్యూల్‌ను అనుసరించి ఎలాంటి అవకతవకలు జరగకుండా జాగ్ర త్తగా నిర్వహించు టకుగాను జిల్లాలోని అన్నియాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఈ పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించుటకుగాను మండల విద్యాశాఖ అధికారులు,మండల నోడల్ అధికారులు, సంబంధిత హెచ్ఎంలు బాధ్యత వహిస్తూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఇచ్చిన టైం టేబుల్ ప్రకారంగా సమర్థవంతంగా నిర్వహించాలని, పరీక్షలను నిర్వహిం చుటకు గాను జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డ్ విభాగ ము డిసిఇబి వరంగల్ ఆధ్వ ర్యంలో ప్రశ్నాపత్రాలు ముద్రించి మండల రిసోర్స్ సెంటర్ లకు పంపించ డం జరిగిందని తెలిపారు. పరీక్షా నిబంధనలకు అనుగుణంగా ప్రశ్న పత్రాలు ఆయా మండల విద్యాశాఖ అధికారులు సంబంధిత పాఠశాల హెచ్ఎంలకు తరగతుల వారిగా విషయాల వారీగా మీడియం వారిగా జాగ్రత్త వహిస్తూ ఇచ్చిన షెడ్యూల్‌ను అనుసరించి అందజేయవలసిందిగా ఆదేశించారు. రోజువారీగా పరీక్షలు నిర్వహించిన తర్వాత సంబంధిత విషయ వారి ఉపాధ్యాయులు మూల్యాంకనం చేసి విద్యార్థులకు ఫలితాలు వెల్లడించవలసిందిగా ఆదేశించినైనది ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం విద్యార్థుల పరీక్ష ఫలితాలను అందజేయుటగాను అందరూ సిద్ధంగా ఉండాలని హెచ్ఎంలను కోరారు. కార్యక్రమంలో డీసీఇబి సెక్రెటరీ గారె కృష్ణమూర్తి, సిహెచ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగలను రాజకీయంగా అణిచివేస్తున్న సీఎం

- కడియంను మాదిగ వాడల్లో తిరగనివ్వం



నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్రంలోని లోక్ సభ ఎస్సీ రిజర్వుడు స్థానాల్లో ఒక్కటి కూడా మాదిగలకు కేటాయించకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలను రాజకీయంగా అణిచివేస్తున్నారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ జన్ను దినేష్‌మాదిగ, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేఖర్‌లు అన్నారు. మంగళవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పిల ఆధ్వర్యంలో కాశీబుగ్గలోని అంబేద్కర్‌సెంటర్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, సీఎం రేవంత్‌రెడ్డి, కడియం శ్రీహరిల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జన్ను దినేష్, కట్ల రాజశేఖర్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలోని మూడు లోక్ సభ రిజర్వుడు స్థానాల్లో రెండు మాలలకు, ఒకటి బైండ్ల సామాజిక వర్గానికి కేటాయించిన కాంగ్రెస్ పార్టీ మాదిగలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. నాగర్ కర్నూల్, పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గాలలో 75శాతానికి పైగా ఉన్న మాదిగలను విస్మరించి మాలసామాజిక వర్గానికి టికెట్లు కేటాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వరంగల్ పార్లమెంటు టికెట్ మాదిగ సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులైన దొమ్మటి సాంబయ్య, సింగపురం ఇందిరలకు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం కూడా లేని మరోసామాజిక వర్గానికి చెందిన కడియం కావ్యకు టికెట్ కేటాయించి కాంగ్రెస్‌పార్టీ పెద్దతప్పు చేసిందన్నారు. మాదిగల రాజకీయ అవకాశాలను దోచుకుంటున్న కడియం శ్రీహరిని ఎన్నికల ప్రచారాల్లో మాదిగ వాడల్లో తిరగనివ్వకుండా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు కోట రాజు, గంగారపు మల్లన్న, ఇసంపల్లి రాజు, బిర్రు చిన్నమహేందర్, మామునూరి అనిల్, పిడకల సంపత్, కోట చంద్రశేఖర్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.


దుర్గమ్మ గుడిలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏబి తండాలో మంగళవారం గిరిజనులు అత్యంత వైభవంగా దుర్గమ్మ పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతోపాటు వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, రాష్ట్ర నాయకులు కుందూరు వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, మాలోత్ రవి, ఎంపీటీసీ బోట్ల మహేంద్ర, సావిత్రి, భాస్కర్ నాయక్, సునీల్ రావు, గంగాధర్‌రావు, పోకల శంకర్, లచ్చు నాయక్, గుగులోతు రమేష్, మోహన్‌నాయక్, ఆడెపు కుమారస్వామి, నాగయ్య, కత్తుల వెంకన్న, కత్తుల ఐలయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి



నవతెలంగాణ-వరంగల్

బల్దియా పరిధిలో చేసిన అభివద్ధి పనులు పూర్తి చేసినప్పటికీ ఇప్పటి వరకు బిల్లులు చెల్లించలేదని పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని హనుమకొండ జీడబ్ల్యుఎంసీ కాంట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జీడబ్ల్యుఎంసీ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యదర్శి ఆదిల్ మాట్లాడుతూ అభివృద్ధి పనులకోసం అప్పులు తెచ్చి పనులు పూర్తి చేసినప్పటికీ బిల్లులు చెల్లించే విషయంలో సంబంధిత అధికారులు ఆలస్యం చేయడం వల్ల అప్పులు పెరిగిపోయి ఆర్థికమైన ఇబ్బందుల గురవుతున్నామన్నారు. బిల్లులు రాకపోయే సరికి పిల్లల ఫీజులు కట్టలేని స్థితిలో ఉన్నామన్నారు.ఇటీవల పైరవీల ద్వారా వెళ్లిన కొంతమంది కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించారని, ఏ పైరవీ లేకుండా పోయిన మరి కొంతమంది కాంట్రాక్టర్లకు మాత్రం బిల్లులు చెల్లించడంలో అధికారులు జాప్యం చేస్తున్నారన్నారు. సోమవారం కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశామని, అదే విధంగా మంగళవారం అకౌంట్ సెక్షన్ విభాగంలో సీనియర్ అకౌంట్ ఆఫీసర్‌ను కలిసి బిల్లులు చెల్లించాలని వినతిపత్రం ఇవ్వడానికి వస్తే ఆ విభాగంలో సీనియర్ అకౌంట్ ఆఫీసర్ అందుబాటులో లేనందున జూనియర్ అకౌంట్ అధికారికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా కమిషనర్ సంబంధిత అధికారులు తక్షణమే బిల్లులు చెల్లిం చి తమ కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, దేవేందర్, కృష్ణంరాజు, తిరుపతి, ఖాజాపాషా, సంతోష్‌నాయక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట నుండి క్రూ డిపో తరలింపును నిలిపివేయాలి



- లేదంటే ఆమరణ నిరాహారదీక్ష
- బీఆర్ఎస్‌కు అభ్యర్థి కరువు
- పార్క్ స్థలంలో బీఆర్ఎస్ కార్యాలయం
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాజీపేట రైల్వే జంక్షన్ నుండి క్రూ డిపో తరలింపును నిలిపివేయకపోతే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం మధ్యాహ్నం అశోక కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాజీపేట జంక్షన్‌ను నిర్వీర్యం చేశారని, తాజాగా కాజీపేటలోని లోకోపైలట్ల కార్యాలయాన్ని సికింద్రాబాద్‌కు తరలించడానికి కుట్రజరుగుతుందన్నారు. రైల్వే యూనియన్‌ల నేతలతో కనీసమాత్రంగా సంప్రదించకుండానే ఉన్నతాధికారులు ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడాన్ని ఖండిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే 3 క్రూలింకులను, 6 రైళ్లను సికింద్రాబాద్‌కు తరలించాలని ఉన్నతాధికారులు ఆదేశాలిచ్చారన్నారు. ఇంత జరుగుతుంటే బీజేపీకి చెందిన కేంద్ర మంత్రి, నేతలు ఏం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయం పట్టించుకోకపోతే కాజీపేట కేంద్రంగా మరో ఉద్యమం ప్రారంభమవుతుందన్నారు. కాజీపేట రైల్వే జంక్షన్ అధికారులతో ఇప్పటికే మాట్లాడానని, ఉన్నతాధికారులతో మాట్లాడుతామని చెప్పామన్నారు.

వేగంగా అభివృద్ధి

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక నగరంలో వేగంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. కాళోజీ కళాక్షేత్రానికి రూ.30 కోట్లు నిధులను మంజూరు చేయించడమే కాకుండా రెండునెలల్లో పూర్తిచేయాలని ఆదేశించినట్లు చెప్పారు. నయీంనగర్ నాలా పనులను త్వరితగతిన చేస్తున్నట్లు చెప్పారు. రూ.40 కోట్లతో సిఎస్ఆర్ గార్డెన్ వరకు రోడ్డు పనులు జరుగుతున్నాయన్నారు.

పార్క్ స్థలంలో బీఆర్ఎస్ కార్యాలయం

బాలసముద్రంలో పార్క్, శిఖంభూమిలో బీఆర్ఎస్ జిల్లా కార్యాలయాన్ని నిర్మించారని, దీనికి సంబంధించి ధృవీకరణ పత్రాలు అడిగితే ఒక నేత ఇవ్వడం లేదన్నారు. దీనిపై విచారణ జరుగుతుందని త్వరలోనే నివేదిక ప్రభుత్వానికి అందుతుందన్నారు. కేవలం రూ.5లక్షలు చెల్లించి ఆ భూమిని తీసుకొని పార్టీ కార్యాలయం నిర్మించారన్నారు. ఏ పార్టీ కార్యాలయాలకు భూమి ఇవ్వకుండా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి మాత్రమే భూమిని కేటాయించారన్నారు. బీఆర్ఎస్ నేతలు చేసిన అక్రమాలు అన్నీఇన్నీ కావన్నారు. ప్రస్తుతం కబ్జాలు లేకుండా నగరం ప్రశాంతంగా వుందన్నారు.

బీఆర్ఎస్‌కు అభ్యర్థి కరువు

అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ నేతలు విచక్షణ మరిచి మాట్లాడుతున్నారని, పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి అభ్యర్థి కరువయ్యారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్‌లోకి వచ్చిన ఎమ్మెల్యేలను రాజీనామా చేయాలని బిఆర్ఎస్ నేతలు డిమాండ్ చేస్తున్నారని, నాడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో చేరితే ఎందుకు రాజీనామా చేయించలేదని ప్రశ్నించారు.

సిగ్గుందా .. కేసీఆర్..

మేం అధికారంలోకి వచ్చి 4 నెలలు మాత్రమే అవుతుండగా, పంటలు మా ప్రభుత్వం వల్లే ఎండిపోతున్నాయని మాజీ సీఎం కేసీఆర్ ప్రచారం చేయడాన్ని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. మీరే చేసిన పాపాలతో మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు పగిలిపోగా, మీరే నాడు నీటిని కిందకు వదిలి ఇప్పుడు పంటలు ఎండిపోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని చెప్పడానికి సిగులేదా కేసీఆర్ ? అంటూ ప్రశ్నించారు.

గతంలో మోరంచవాగుకు భారీ వరద వచ్చి రహదారులు మునిగిపోయి 8 మంది గల్లంతయితే నాడు రాని సీఎం కేసీఆర్, నేడు పంటలు ఎండిపోతున్నాయని ప్రతిపక్ష హోదాలో రావడం గమనార్హమన్నారు. హన్మకొండ నగరం భారీ వర్షాలతో మునిగిపోతే కేసీఆర్ రాలేదు, నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. అధికారం కోల్పోవడాన్ని జీర్ణించుకోలేక చవకబారు మాటలు మాట్లాడుతున్నారన్నారు.

ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస రావు, ఇవి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, జక్కుల రవీందర్, విజయశ్రీ రజాలీ, మామిండ్ల రాజు, చీకటి శారద ఆనంద్, మానస రాంప్రసాద్, జిల్లా నాయకులు నాయిని లక్ష్మారెడ్డి, మహ్మద్ అంకూస్, బంక సరళ, మీర్జా అజీజుల్లా బేగ్, డాక్టర్ శ్రవణ్, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ అంశాలపై సమగ్ర పరిజ్ఞానం అవసరం

- బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే



నవతెలంగాణ-వరంగల్

శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు పారిశుద్ధ్య సంబంధ అంశాలపై సమగ్ర పరిజ్ఞానం అవసరం అని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీవాకడే అన్నారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో శానిటరి ఇన్‌స్పెక్టర్ లతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమీషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ శానిటరీ ఇన్‌స్పెక్టర్లు వారికి కేటాయించిన డివిజన్‌ల గురించి సంపూర్ణ పరిజ్ఞానం అవసరం అని, వారంలోగా ప్రతి డివిజన్‌లోని అన్ని డ్రైన్‌లు శుభ్రంగా ఉండాలని, పారిశుద్ధ్య సిబ్బంది అటెండెన్స్‌పై శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ల పర్యవేక్షణ ఉండాలన్నారు. క్షేత్రస్థాయి లో మానిటరింగ్ చేయాలని, ఎస్ఐలకు కేటాయించిన డివిజన్‌లలో మొత్తం మంది పారిశుద్ధ్య సిబ్బంది అటెండెన్స్ ఉండాలని, గైర్హాజరైతే చర్యలు తప్పవని, ముందస్తు అనుమతిలేకుండా విధులకు గైర్హాజరు కాకూడదని, ఎస్ఐలకు కేటాయించిన కాలనీ ల సంబంధిత సమాచారం అందుబాటులో ఉండాలని, డ్రైన్ క్లీనింగ్ చేస్తే అందుకు సంబంధించిన ఫోటోలు నమోదు సంబంధిత రిజిస్టర్ ఫోటో గ్రూప్‌లో పెట్టాలని, సమాంతరంగా గ్యాంగ్ వర్క్‌లు కొనసాగాలని, ఎస్ఐలు స్వచ్ఛ ఆటోల లాగ్ బుక్‌లు తనిఖీ చేయాలన్నారు. డివిజన్‌ల వారిగా పారిశుద్ధ్య సిబ్బంది హాజరు వివరాలు వాట్స్ అప్ గ్రూప్ లో రోజు వారిగా నమోదు చేయాలని, శానిటేషన్ సంబంధిత సమస్య లు ఉత్పన్నం అయినట్లు తన దష్టికి వేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎస్ఐలు సమగ్ర సమాచారంతో డైరీ నిర్వహించాలని కమీషనర్ తెలిపారు.

వడదెబ్బ నివారణ చర్యల పోస్టర్ ఆవిష్కరణ

వడదెబ్బ నివారణపై అవగాహన కోసం రూపొందించిన పోస్టర్‌ను కమీషనర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ వెంకటరమణ సిబ్బంది కి వడదెబ్బ తగ లకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి తెలియ జేశారు. ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ చీఫ్‌సెక్రటరీ ఆదేశం మేరకు పారిశుధ్య సిబ్బంది కి వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కల్పించాలని సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో అదనపు కమీషనర్ అనిసుర్‌రషీద్, బల్దియా సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, వరంగల్ జిల్లా డిఎం, హెచ్ఓ వెంకటరమణ, డిప్యూటీ కమిషనర్ లు కృష్ణారెడ్డి, గొడిశాల రవీందర్, శానిటరీ సూపర్ వైజర్ లు సాంబయ్య, నరేందర్, భాస్కర్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సంక్షోభ పాలనలో నష్టపోతున్న రైతులు : పెద్ది



నవతెలంగాణ-ఖానాపురం

కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షోభ పాలన వలన మండల రైతుల పొలాలకు సమయానికి నీరు అందక, లో ఓల్టేజ్ కరెంటుతో మోటర్లు కాలి తీవ్రస్థాయిలో రైతులు నష్టపోతున్నారని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు పూర్తిస్థాయి ఆయకట్టు రైతులకు సరిపడా నీరందించి పూర్తిస్థాయి ఆయకట్టు రైతులు వరి సాగు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలన వచ్చాక ఆయకట్టు రైతులు 70 శాతం మాత్రమే సాగుచేస్తున్నారని మిగతా 30 శాతం వరి సాగు కనుమరుగైందని అన్నారు. పూర్తి ఆయకట్టుకు నీరందిస్తామని హామీఇచ్చిన కాంగ్రెస్ పాలకులు ప్రస్తుతం రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటే కానరాకుండా పోయారని అన్నారు. నర్సంపేటకు సాగునీరు సమృద్ధిగా రావడం కోసం గతంలోనే డీబీఎం 38,40,48 కాలువల దగ్గర క్రాస్ రెగ్యులేటర్లను కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించామన్నారు. కనీసం ఇరిగేషన్ అధికారులతో నీటిపారుదల విషయమై సమీక్ష సమావేశాలను నిర్వహించకుండా కాంగ్రెస్ పాలకులు రైతులను అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ హయాంలో ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించామే తప్ప, నీళ్లు లేక, కరెంటులేక రైతులు నష్టపోయిన దాఖలు లేవన్నారు. రైతులధాన్యానికి కింటాకు రూ.500 లు ప్రోత్సాహాన్ని అందిస్తామని మేనిఫెస్టోలో తెలిపిన కాంగ్రెస్ పాలకులు ఇంతవరకు ఆచరణలో పెట్టలేదని అన్నారు. ఇప్పటివరకు రైతుబంధు, 2 లక్షల రుణమాఫీ కూడా ఇవ్వలేని పరిస్థితులలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఎద్దేవాచేశారు. రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిలబడుతుందని ఈ నెల 6న జరిగే రైతు దీక్షను అన్ని మండలాల రైతులు సమన్వయంతో విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ సమావేశంలో ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట రామనరసయ్య, ఎంపిటిసి షేక్ సుభాన్ బీమౌలానా, నర్సంపేట ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు కాస ప్రవీణ్, గుగులోతుసుమన్, నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాహన తనిఖీల్లో రూ.6.40 లక్షల నగదు స్వాధీనం



నవతెలంగాణ-శాయంపేట

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మంగళవారం వాహన తనిఖీలు చేపట్టగా రూ.6.40 లక్షల నగదును పట్టుకొని సీజ్ చేసి భూపాలపల్లి ఫ్లయింగ్ స్క్వాడ్ టీంకు అప్పగించినట్లు ఎస్సై సిహెచ్.ప్రమోద్‌కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని కొత్తగట్టు సింగారం స్టేజి వద్ద వాహన తనిఖీలు చేపట్టగా ములుగు జిల్లా కాట్రపల్లికి చెందిన ఎటుకూరి వెంకన్న ఎటువంటి ఆధారాలు లేకుండా రూ.3.90లక్షల నగదు తీసుకెళ్తుండ గా తనిఖీల్లో పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు.

చిట్యాల మండలం జూకల్లుకు చెందిన తాటరాజ బాబు వాహనంలో రూ.2.50 లక్షల నగదు తీసుకె ళ్తుండగా వాహన తనిఖీలలో పట్టుకొని సీజ్ చేసిన ట్లు తెలిపారు. మొత్తంగా రూ.6.40లక్షలు నగదు ను పంచనామా చేసి భూపాలపల్లి ఫ్లయింగ్ స్క్వాడ్ టీంకు అందజేసినట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు ఎటువంటి ఆధారాలు లేకుండా 50వేలకు మించి నగదు తీసుకెళ్లవద్దని హెచ్చరించారు. ఎన్నికల నియమ నిబంధనలకు కట్టుబడి ఉండాలని ఎస్ఐ ప్రమోద్ కుమార్ తెలిపారు.

వాహనాల తనిఖీల్లో డబ్బు పట్టివేత

కమలాపూర్ : వాహనాలను తనిఖీలు చేస్తుండగా నగదు పట్టుకొని సీజ్ చేసినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు. మంగళవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం త్వరలో జరగబోవు లోక్ సభ ఎన్నికల దృష్ట్యా తమసిబ్బందితో యుక్తముగా కమలాపూర్ అంబేద్కర్ సెంటర్ వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా హుజురాబాద్ కు చెందిన ఎర్రం మమత వద్ద 88 వేల రూపాయలు పట్టుబడినట్లు తెలిపారు. ఇట్టి 88 వేల రూపాయలకు సంబంధించి ఎలాంటి సరైన పత్రాలు లేనందున సీజ్ చేసి డి ఆర్ డి ఓ శ్రీధర్ కరీంనగర్ నోడల్ ఆఫీసర్ డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ కమిటీ కి అప్పగించినట్లు సిఐ హరికష్ణ తెలిపారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

- షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లాలో గ్రూప్ 1, 2, 4 ఉద్యోగాలను సాధించుటకు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ వరంగల్ జిల్లా ద్వారా గ్రూప్స్ 1,2,4 ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకొనుటకు షెడ్యూల్డు కులాల నిరుద్యోగ యువత ఫౌండేషన్ కోర్సును ఎ రీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించుటకు ఉచి త కోచింగ్ ఎల్‌బీ కళాశాల వరంగల్‌లో ప్రారంభమైందని అనుభవం కలిగిన ఉత్తమఅధ్యాపకు లతో అన్నిసబ్జెక్టుల్లో విషయ బోధన చేయబడుతుందన్నారు. కోచింగ్ తీసుకునేవారికి మెటీరియల్ కూడా ఉచితంగా అందచేయబడు నని, కోచింగ్ తీసుకునే విద్యార్థిని విద్యార్థులకు ఉచిత హాస్టల్ సౌకర్యం కల్పించబడును షెడ్యూల్డు కులముల అభివృద్ధిశాఖ వరంగల్ జిల్లా ద్వారా ఏర్పాటు చేయబడినదని తెలిపారు. డిగ్రీ ఉత్తీర్ణులైన ఎస్సీవిద్యార్థులు కోచింగ్ తీసుకోవడానికి ఆసక్తి ఉన్న విద్యార్థులు కులం, ఆదాయం, నివాసం, డిగ్రీ సర్టిఫికెట్స్‌లను ఎస్సీ కళాశాల బాలుర హాస్టల్ సుధానగర్, అమృత థియేటర్ వద్దనున్న కార్యాలయానికి రావాలని కోరారు. మూడు నెలల కోచింగ్‌తోపాటు భోజనహాస్టల్ వసతి కల్పించడం జరుగుతుందన్నారు. మరింత సమాచారం కోసం 9346374583, 6302885783, 9908155090 సంప్రదించాలని తెలిపారు.

ఓటుహక్కు ప్రాధాన్యతను ప్రజలకు తెలపాలి

- బల్దియా అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్



నవతెలంగాణ-వరంగల్

ఓటు హక్కు ప్రాధాన్యతను గురించి ప్రజలకు తెలియజేయాలని బల్దియా అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్ అన్నారు.లోక్ సభ ఎన్నికల నేపద్యం లో వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ పరిధి 106- వరంగల్ (తూర్పు) నియోజక వర్గానికి సంబందించి స్వీప్ -2024 అవగాహన కార్యక్రమానికి అదనపు కమీషనర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని అలాంటి ఓటును ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండా స్వేచ్ఛగా వినియో గించుకోవాలని, అమత మిత్రలుగా ఓటుహక్కు ప్రాముఖ్యతను గురించి ప్రజల్లోకి విస్తతం గా తీసుకెళ్లి ఓటింగ్‌శాతం పెరగడానికి కృషి చేయాలన్నారు.అనంతరం నిర్వహించిన ఓటరు ప్రతిజ్ఞలో అధికారులు అమృతమిత్రలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ (తూర్పు) నియోజకవర్గ నోడల్ అధికారి కోలా రాజేష్‌కుమార్, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సెక్రటరీ విజ యలక్ష్మి, ఈఈలు బిఎల్ శ్రీనివాస్, రాజయ్య శ్రీనివాస్, టీఎంసీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నమ్ముకున్న వారందరిని కాపాడుకుంటా

నవతెలంగాణ-కాశిబుగ్గ

పార్టీ కార్యకర్తలను, నన్ను నమ్ముకున్న అందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని బిజెపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఏనుమాముల, ఇతర కాలనీల నుండి సౌరం రాజు, నాగబోయిన మాధవిల ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన 100 మంది బీజేపీలో చేరగా వారికి ఆరూరి రమేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో డివిజన్ నుండి అధిక మెజారిటీ వచ్చే విధంగా తగిన ప్రణాళిక రూపొందించుకుని ముందుకు వెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కార్యక్రమంలో దండుచక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : నన్ను నమ్ముకున్న ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని బిజెపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. మండలం లోని ఏనుగల్లు గ్రామానికి చెందిన 12 వ వార్డు సభ్యులు తోర్రి లక్ష్మణ్ యాదవ్, 11 వార్డు సభ్యులు కానిగంటి కవిత, విజయకుమార్, దేశిరాంలకు మంగళవారం బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ వర్ధన్నపేట నియో జకవర్గం నుండి బీజేపీకి అత్యదిక మెజారిటీ వచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోని ముందుకు వెళ్లాలని నాయకులను కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏకాంతంగౌడ్, గూడ నరేందర్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలి : ఎంపీడీవో



నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలో పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ పథకం సిబ్బందితో గ్రామ పంచాయతీల వారీగా మంచి నీటి సమస్యల పై, ఉపాధి హామీ పనుల పురోగతిపై మండల ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా గ్రామపంచాయతీల్లో ప్రజలకు త్రాగునీటి సౌకర్యంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఏప్రిల్ మాసం నుండి ప్రభుత్వం రోజువారి కూలీని రూ.272 నుండి రూ.300 కు పెంచి నందున ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీల సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి పని ప్రదేశంలో కూలీలకు షేడ్‌ఏర్పాటు, తాగునీటి సౌకర్యాలు కల్పించుట మెడికల్ కిట్ ఏర్పాటుచేసి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రస్తుతం ఎండలు అధికం కావడంతో వేడిదృష్ట్యా ప్రజలు, ఈజీఎస్ లేబర్ మధ్యాహ్నం 12 గంటల తర్వాత ఎండలో తిరగవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజేందర్, సీఐ క్రాంతికుమార్, మండల వైద్యాధికారి డాక్టర్ స్పందన, మెడికల్ ఆఫీసర్, ఏపీఓ రాజిరెడ్డి పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్అసిస్టెంట్లు ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

నీటిఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

- అదనపు కలెక్టర్ రాధిక గుప్తా



నవతెలంగాణ-కమలాపూర్

రాబోయే రోజులలో నీటిఎద్దడి లేకుండా నివారణ చర్యలు చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మంచినీటి సరఫరా సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నీటిఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అవసరమున్నచోట్ల మరమ్మత్తులుచేసి పూర్తిచేసి మంచినీటిని సక్రమంగా ప్రజలకు అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక అదనపు కలెక్టర్ తనిఖీ చేసి రిజిస్టర్లను పరిశీలించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ప్రజలకు 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్ పీఓ సుదర్శన్, ఎంపీడీవో గుండె బాబు, ఆర్ డబ్ల్యుఎస్ డీఈ శ్వేత, మిషన్ భగీరథ డిఈ శ్రీనివాస్, ఎంపీఓ జి.విమల, గ్రామ కార్యదర్శి రమణారెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్పీడీసీఎల్‌లో ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్పీడీసీఎల్ విద్యుత్‌భవన్ ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ ప్రతీఏటా చలివేంద్రాన్నిఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. పాదచారులు, వాహనచోదకులు చల్లనినీరు సేవించాలనికోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, సీజీఎంలు తెలంగాణ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నార్ల సుబ్రమణేశ్వర్ రావు, అధ్యక్షులు ఎం.ఇంద్రసేనారెడ్డి, సహాయ ప్రధాన కార్యదర్శి పి.మల్లికార్జున్, కంపెనీ సలహాదారుడు జె.మధుసూదన్, జ్యోతిర్మయి, సర్కిల్ సెక్రటరీలు అనిల్ కుమార్, వంశీకృష్ణ, తరుణ్, రాజు, సతీష్, ఆసోసియేషన్ సభ్యులు తదిరత రులు పాల్గొన్నారు.

డాక్టర్ శంకర్ ఆసుపత్రిపై హెచ్ఆర్‌సీలో ఫిర్యాదు

విచారించిన ఆయూష్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌కుమార్



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రంలోని డాక్టర్ శంకర్ ఆసుపత్రిలో ఇటీవల అనుమానాస్పదంగా మరణించిన రోగుల బంధువులు హ్యూమన్ రైట్స్ కమిషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. హెచ్ఆర్‌సీ ఆదేశాల మేరకు హసన్‌పర్తి బస్టాండులోని డాక్టర్ శంకర్ ఆసుపత్రిని ఆయూష్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌కుమార్, ఆర్‌డీడీ రవినాయక్ మంగళవారం సందర్శించారు. ఆసుపత్రి తాళంవేసి ఉండడంతో సంబంధిత విచారణ అధికారులు డాక్టర్ శంకర్ ఆచూకి కోసం ఆరా తీసారు. ఈ విషయంపై సంబంధిత విచారణ అధికారులను 'నవతెలంగాణ' వివరణఅడగగా హెచ్ఆర్‌సీ ఆదేశాల మేరకు ఆసుపత్రిలో జరిగిన ఘటనలపై విచారణకు వచ్చినట్లు తెలిపారు.

వయోవృద్ధులకు ఉచిత ఆరోగ్య శిబిరం



నవతెలంగాణ-దామెర

మండలంలోని లాదెళ్ల గ్రామంలో హనుమకొండ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం లాదెళ్ల గ్రామంలోని గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో వయోవృద్ధులకు ఉచిత ఆరోగ్య సంచార వైద్య శిబిరం హనుమకొండ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి ఆదేశాను సారం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 సంవత్సరాలకు పైబడిన వారికి సంచార వైద్య సేవల ద్వారా వద్ధులకు బీపీ, షుగర్, రక్తపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందిస్తున్నామని తెలిపారు. ఇలాంటి శిబిరాలను గ్రామంలోని వద్ధులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో రెడ్‌క్రాస్ డాక్టర్లు జె.కిషన్‌రావు, డాక్టర్ టి మదన్‌మోహన్‌రావు, రెడ్‌క్రాస్ సిబ్బంది శివకుమార్, గంగాధర్, పవన్, నరసింహచారి, శ్రీకాంత్, సుమంత్, పోశాలు, వృద్ధులు పాల్గొన్నారు.

నేడు పలుచోట్ల విద్యుత్ కోతలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని హసన్ పర్తి ఎల్లాపూర్ ఇండస్ట్రియల్ ఫీడర్ పరిధిలో విద్యుత్ కోత విధిస్తున్నట్లు మండల విద్యుత్ ఏఈ రాంశెట్టి మౌనిక తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్లాపూర్ ఇండస్ట్రియల్ ఫీడర్ పరిధిలోని ఎల్లాపూర్, అనంత సాగర్ గ్రామాలలో ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు అలాగే హసన్ పర్తి ఇండస్ట్రియల్ ఫీడర్ పరిధిలోని హసన్ పర్తి టౌన్, సీతంపేట గ్రామాలలో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ కోతలు ఉంటాయని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని మండల విద్యుత్ ఏ ఏఈ రాంశెట్టి మౌనిక కోరారు.

'రైతు నేస్తం' రైతులకు ఎంతో ఉపయోగకరం

నవతెలంగాణ-సుబేదారి

రైతు నేస్తం రైతులకు ఎంతో పయోగకరం అని హనుమకొండ ఏడిఏ కె.దామోదర్‌రెడ్డి అన్నారు. హనుమకొండ పలివేల్పుల, పరకాల రైతు వేదికలో మంగళవారం ఉదయం 10 గంటలనుంచి 11.30 వరకు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. హైదరాబాద్ నుంచి టెలికాస్ట్ చేసిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు డాక్టర్ బి.గోపి, సైంటిస్ట్ హెడ్,ఇనిస్టిట్యూట్ ఆఫ్ సాయిల్ హెల్త్ మేనేజ్మెంట్ నుంచి డాక్టర్ ఎ.మాధవి, కొర్ర శంకర్, రామచంద్రారెడ్డి తదితర శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ఇంటిగ్రేటెడ్ న్యూట్రియంట్ మేనేజ్‌మెంట్ వీడియోలు రైతులకు చాలా వరకు ఉపయోగ పడతాయన్నారు. రైతులు మొక్కజొన్న పంటలపై సందేహాలను శాస్త్రవేత్తలతో వీడియోకాల్‌లో నివృత్తి చేసుకున్నారు. ధర్మసాగర్, వేలేరు, ఐనవోలు, కాజీపేట, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల రైతులు హాజరయ్యారని ఏడీఏ తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఏవో ఏ.శ్రీలత, ఏఈఓలు లావణ్య, అనూష తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతలు మల్లికార్జునఖర్గే, రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం





నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఎంపీ టికెట్ ఇవ్వకుండా అతి తక్కువ జనాభా కలిగిన ఉప కులానికి ఎంపీ టికెట్ కేటాయించడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే, సీఎం రేవంత్‌రెడ్డిల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెస్పి జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ, వేల్పుల సూరన్న కాపులు మాట్లాడుతూ తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక్క ఎంపీ టికెట్ ఇవ్వకుండా మాదిగలను రాజకీయంగా అణిచివేస్తున్న కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఈ ఎంపీ ఎన్నికల్లో మాదిగలు ఓట్లు వేసి బుద్ధి చెప్పాలని మాదిగలకు విజ్ఞప్తి చేశారు. మాదిగల ద్రోహి, మాదిగలకు వచ్చే ప్రతి పదవిని పూటకో పార్టీ మారుస్తూ మాదిగల పదవులను మోసపూరితంగా తీసుకుంటున్న కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యకు వరంగల్ పార్లమెంట్ ఎంపీ టికెట్ ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. కడియం శ్రీహరి కూతురు కావ్యను ఈ ఎంపీ ఎన్నికల్లో ఓడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ, ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రేణుకుంట్ల ఉమమహేష్ మాదిగ, ఎంవైయస్ మాజీ రాష్ట్ర నాయకులు చేతల్ల శివ మాదిగ, ఎమ్మెస్పి నాయకులు అక్కెనకుంట వెంకటస్వామి మాదిగ , జేరిపోతుల సారంగపాణి మాదిగ, ఎమ్మెస్పి జిల్లా కార్యదర్శి రాజరపు కిరణ్ మాదిగ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేయూ గేట్ వద్ద కడియం దిష్టిబొమ్మ దగ్ధం

హనుమకొండ చౌరస్తా : కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద అంబేద్కర్ విద్యార్థి సమైక్య, బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కడియం శ్రీహరి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీఎస్‌ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ దళిత నాయకత్వాన్ని అణచి వేస్తూ వారి త్యాగాల పునాదుల మీద వివిధ పార్టీల నుండి టికెట్ తెచ్చుకుంటూ గెలుస్తూ పదవులు అనుభవిస్తూ అవకాశవాద రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో వాళ్ళ కుమార్తె కడియం కావ్యను చిత్తుచిత్తుగా ఓడిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, ప్రధాన కార్యదర్శి రాహుల్‌గాంధీ వరంగల్ పార్లమెంట్ టికెట్ విషయంలో పునరాలోచించి వెంటనే వరంగల్ పార్లమెంటు సీటు ను మాదిగలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో విద్యార్థి నాయకులు బోట్ల మనోహర్ నాయకులు మచ్చ పవన్కళ్యాణ్, కుమ్మరి శ్రీనాథ్, జూపాక చరణ్ ఎల్తూరి సాయికుమార్, ఓదెల అరిస్టాటిల్, జీవన్, వివేక్‌లు పాల్గొన్నారు.

ఇద్దరు నకిలీ నక్సలైట్ల అరెస్ట్ : ఏసీపీ దేవేందర్‌రెడ్డి



నవతెలంగాణ-హన్మకొండ

ఇద్దరు నకిలీ నక్సలైట్లను అరెస్ట్ చేసినట్లు హన్మకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం హన్మకొండ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ వివరాలు వెల్లడించారు. గత నాలుగురోజుల క్రితం భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు చర్లపల్లి ఏరియా కమిటీ సీపీఐ మావోయిస్ట్ కమెండర్ దేవన్న పేరున గుర్తు తెలియనివ్యక్తి ఎస్ఎస్ఆర్ గ్రూప్ వారికి, అజార హాస్పిటల్, దీపక్ స్కిన్ క్లినిక్ హాస్పటల్ లకు లెటర్ ఇచ్చి ఇందులో పాలను ఎక్కువ ధరకు అమ్ముతున్నారని, రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ, డబ్బులు అధిక మొత్తంలో దోచుకుంటున్నారని అందుకు ఎస్ఎస్ఆర్ గ్రూప్, హాస్పటల్ వారిని ఆస్తుల వివరాలు, భూమి పత్రాలు ఇంటిస్థల పత్రాలు, హాస్పిటల్ లైసెన్సు, డబ్బులు పట్టుకొని చర్చకు రావాల్సిందిగా ఈ విషయాన్ని పోలీసు వారికి చెప్తే ఈడి, సిబిఐ వారికి పట్టిస్తామని లేకుంటే మా నక్సలైట్ చేతిలో చచ్చిపోతారని బెదిరించారని ఈ విషయంలో ఎస్ఎస్ఆర్ గ్రూప్ వారు ఆత్మకూర్ పోలీస్‌స్టేషన్‌లో,అజార హాస్పిటల్, దీపక్ స్కిన్ క్లినిక్ వారు హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫిర్యాదు చేయడంతో వారిపై 3 కేసులు నమోదుచేసి ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో దర్యాప్తు చేస్తున్నామని ఈ క్రమంలో మంగళవారం ఉదయం ములుగురోడ్డులో ఉన్న హనుమాన్‌జంక్షన్ వద్ద వాహనాల తనికి చేస్తుండగా ఏ-1నిందితుడు దాసరి శ్రీకాంత్ తన బండి మీద ములుగువైపు నుండి వస్తు పట్టుబడగా ఇతనిని విచారించగా తాను చేసిన నేరం ఒప్పుకోని మావోయిస్ట్ పేరుతో లెటర్ ప్యాడ్ తయారు చేయించిన వరంగల్ లో ఉన్న తనకు తెలిసిన బాలిని మహేష్ పేరు చెప్పగా అతని షాప్‌వద్దకు వెళ్ళి తనను పట్టుకొని విచారించగా తాను కూడా చేసిన నేరం ఒప్పుకున్నారని తెలిపారు. వారిద్దరిని అదుపులోకి తీసుకున్నామని వారి వద్ద నుండి ఒక స్మార్ట్‌ఫోన్, ఒక జియో కీప్యాడ్ ఫోన్, 65- మావోయిస్ట్ పేరున ఉన్న ఖాళీ లెటర్‌ప్యాడ్ పత్రాలు, 1-మోటార్ సైకిల్, 1-నలుపురంగు క్యాప్, తదితర వస్తువులు స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. ఇలాంటి బెదిరింపు లు ఎవరు చేసినా వారు భయపడకుండా నేరుగా వారి పరిధిలోని పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని వారి పేర్లను గోప్యంగా ఉంచి నిందితుల్ని పట్టుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ ఇన్‌స్పెక్టర్ సతీష్ కుమార్, ఎస్సైలు పాల్గొన్నారు.

లే అవుట్‌లపై కలెక్టర్ సమీక్ష



నవతెలంగాణ-సుబేదారి

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో లేఅవుట్ అనుమతుల కోసం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధ్యక్షతన లేఅవుట్ కమిటీ సమావేశం మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా పరిధిలోని పలు ప్రాంతాల్లో లే అవుట్ అనుమతుల కోసం ప్రతిపాదనలు రాగా వాటిపై కమిటీ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్‌రెడ్డి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, సిటీ ప్లానర్ వెంకన్న, సాగునీటిపారుదల శాఖ, ల్యాండ్స్ సర్వే విభాగం అధికారులు పాల్గొన్నారు.

ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోవాలి : దాస్యం



నవతెలంగాణ-హన్మకొండ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అన్యాయం చేస్తున్నాయని, ఆయా ప్రభుత్వాల చర్యల కారణంగా సాగునీళ్ల లేక పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బంది పడుతున్నారని, చివరి ఆయకట్టు వరకు నీరందించి రైతులకు అండగా నిలవాలని మాజీ చీఫ్‌విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ కోరారు. మంగళవారం అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డికి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య కలిసి దాస్యం వినయ్‌భాస్కర్ వినతిపత్రం అందజేశారు. అనంతరం బీఆర్ఎస్ హన్మకొండ జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ కండ్లముందే పంటలు ఎండిపోతుంటే రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంట్ కోతలు మొదలయ్యాయని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 200కు పైగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. యాసంగిలో పండే ప్రతి పంటకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన నేపథ్యంలో ఆ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎండిన పంటలను అంచనా వేయాలని, నష్టపోయిన ప్రతి ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కరెంట్ కోతలను ఎత్తివేసి , 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కోరారు.

బీఆర్ఎస్ రైతాంగం పక్షాన పోరాడుతుందని తెలిపారు. ఒకవేళ ప్రభుత్వం స్పందించని పక్షంలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని, పోరాటాన్ని వివిధ రూపాల్లో చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ డా. సుధీర్ కుమార్, మాజీ చైర్మన్లు, నాగుర్ల వెంకటేశ్వర్లు సుందర్ రాజ్‌యాదవ్, మర్రి యాదవ రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా కో-ఆర్డినేటర్ లలితాయాదవ్, జెడ్పీటీసీలు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఆపద సమయంలో 108కు దారి ఇవ్వాలి

- ప్రాజెక్టు మేనేజర్ శివకుమార్



నవతెలంగాణ-సుబేదారి

ఆప్డద సమ యంలో 108కు దారి ఇవ్వాలని ప్రజలను ప్రాజెక్టు మేనేజర్ శివకుమార్ కోరారు. అంతర్జాతీయ ఈఎంటీ డే (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్) పురస్క రించుకుని జీవీకే ఈఎంఆర్ఐ 108 సర్వీస్‌లో పనిచేస్తున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్ అందరికీ మంగళవారం హనంకొండ జిల్లా కలెక్టరేట్‌లో 108 ప్రాజెక్టు మేనేజర్ శివకుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాజెక్ట మేనేజర్ మాట్లాడుతూ ఆయాజిల్లాల వారీగా ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషన్స్ అత్యవ సరసేవల కేసుల వివరాలను అందించడం జరిగినది. 2023 మార్చి నుంచి 2024 ఏప్రిల్ వరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో 68583 మెడికల్ కేసులను, 11360 ప్రెగ్నెన్సీ కేసులకు సేవలందించారు. 24/7ఇప్పుడు ఉన్నటువంటి నూతన టెక్నాలజిని వినియోగించుకుని ప్రజలకు అత్యవసర సేవలను మరింత పకడ్బందీగా సేవలందించి ప్రజల ప్రాణాలను కాపాడాలని సూచించడం జరిగింది .

ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ లక్ష్మణ్ ,రాము, సిబ్బంది బాలాజీ నాయక్, చైతన్య వేణు, నరేష్, దస్తగిరి, రామచందర్, ప్రకాష్ తదితర సిబ్బంది పాల్గొనడం జరిగిందని శివకుమార్ తెలిపారు.

వ్యవసాయరంగంలో సాంకేతికత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

- ఎస్సార్ ఏయూ డీన్ డాక్టర్ గుంటి భూపాల్‌రాజ్



నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యార్థులు వ్యవసాయరంగంలో సాంకేతిక తతో కూడిన నైపుణ్యాన్ని పెంపొందించు కొని తమ పరిశోధనల ద్వారా రైతులకు లాభసాటి పంటలు అందించేందుకు కృషిచేయాలని ఎస్సార్ వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ గుంటి భూపాల్‌రాజ్ సూచించారు. మండలంలోని గంటూర్‌పల్లిలో ఎస్సార్ వ్యవసాయ విశ్వవిద్యాలయం బీఎస్సీ అగ్రికల్చర్ ఫైనల్ ఇయర్ విద్యార్థినీల గ్రామ వనరులపై రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీలు గ్రామంలోని వనరులను గుర్తించి గ్రామచిత్రపటం ద్వారా అవగాహన కల్పించి వనరులను ఏవిధంగా ఉపయోగించుకోవాలో రైతులకు వివరించారు. వ్యవసాయంలో కంపో స్టు ఎరువుల ఉపయోగం, నీటి వినియోగం, చెరు వుమట్టి ద్వారా పంటలకు జరిగే లాభాలు, మార్కె ట్‌లో డిమాండ్ ఉన్న పంటలఉత్పత్తి చేసుకొని సమీపంలోని మార్కె ట్‌కు తరలించి అధికలాభాలు పొందడం గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు ప్రదర్శించిన వివిధ రకాల వనరుల చిత్రప్రదర్శనలను, యంత్రాల వినియోగం, పంట దిగుబడులు పెంచుకునేందుకు వినియోగించే మందుల వినియోగంలో తగిన జాగ్రత్తల గురించి రైతులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అగ్రికల్చర్ ఆఫీసర్ అనురాధ మాట్లాడుతూ విద్యార్థులు వ్యవసాయం రంగంలో నూతన పరిశోధనలపై అవగాహన పొంది రైతులకు మేలైన పంట దిగుబడులకు కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలోఅసిస్టెంట్ ప్రొఫెసర్ సాయిల్ సైన్స్ డాక్టర్ వైభవ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎక్స్‌టెన్షన్ నరేష్, ఎంటమాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లాల్‌సింగ్ రాథోడ్, రైతులు పెద్ది మల్లారెడ్డి, ఇ.దేవెందర్‌రెడ్డి, పి.దేవెందర్‌రెడ్డి, మహేందర్ రెడ్డి, కిషన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కందుల మల్లారెడ్డి, విద్యార్థినీలు పి.ఆశ్రిత, ఎల్.సుప్రియ, వాహిణి, వైకుందన, లక్ష్మీప్రసన్న, మేఘన తదితరులు పాల్గొన్నారు.

నాల అభివృద్ధి పనులను పరిశీలించిన నాయిని



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ నగరంలో వరద ముంపు ప్రాంతాలను అభివద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులతో నగరంలోని నయీం నగర్ వద్ద కరీం నగర్ రహదారిపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నేడు పరిశీలించారు. నగరం లో చేపట్టిన అభివద్ధి పనులను నాణ్యతతో నిర్ణీత కాలంలో పూర్తి చేసి విధంగా కషి చేయాలని అన్నారు వరంగల్ నగరాన్ని అభివద్ధి చేసేందకు కషి చేయడం జరు గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రా వు, గుంటి శ్రీనివాస్, తోట వెంకన్న, జక్కుల రవీందర్ యాదవ్, చీకటి శారదఆనంద్, పోతుల శ్రీమాన్, మానస రాంప్రసాద్ . మాజీ కార్పొరేటర్ వీరగంటిన రవీందర్, డాక్టర్ శ్రవణ్, రాహుల్ రెడ్డి, నాయిని లక్ష్మారెడ్డి, నలుబోల సతీష్, మౌటం సత్యనారాయణ పల్లె రాహుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సి మెమో పోయినది

హనుమకొండ జిల్లా, శాయంపేట మండలం, తాహేరాపూర్ గ్రామానికి చెందిన యాట అంజలి ఆర్టీసీ బస్సులో హనుమకొండ నుండి ఇంటికి వస్తుండగా ఈ నెల 1న సర్టిఫికెట్ ఫైలు బస్సులో మర్చిపోయినది. ఆ ఫైల్‌లో ఎస్.ఎస్.సి. ఒరిజినల్ మెమో టీఎస్ - హెచ్ హెచ్ 215621 నెంబర్ గల మెమో పోయినది. దొరికినవారు సెల్ నెంబర్ 8247440331 కు సంప్రదించి అందజేయగలరు.

ఇట్లు...యాట సదానందం

ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సదాశివరెడ్డి

నవతెలంగాణ-హన్మకొండ

దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతున్న వారిని, అనారోగ్యానికి గురైన ఉద్యోగ ,ఉపాధ్యాయులను గర్భిణీలు అయిన మహిళా ఉద్యోగులను, రిటైర్మెంట్ కు ఆరు నెలల లోపు ఉన్న ఉద్యోగులను, ఉపాధ్యాయులను ఎన్నికల విధుల నుంచి మినహాయించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఎన్నికల విధుల నుంచి వికలాంగ ఉద్యోగ, ఉపాధ్యాయులను తదితరు ఉద్యోగులను మినహాయించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు అలాగే వేసవి కాలాన్ని దష్టిలో పెట్టుకొని పోలింగ్ కేంద్రాల్లో తాగునీటి వసతి ఏర్పాటు చేయాలని, కూలర్లు ఏర్పాటు చేయాలని కోరారు.

అలాగే ఎన్నికల విధుల్లో పాల్గొన్న పోలింగ్ సిబ్బందికి డ్యూటీ సర్టిఫికెట్లు అందజేయాలని కోరారు. కలెక్టర్ ను కలిసిన వారిలో టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం సదాశివరెడ్డి , పెండెం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రవీందర్ రాజు, జిల్లా కార్యదర్శి సిఎస్ఆర్ మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మదగ్గ తెలుగు దినపత్రిక
3
జనగామ
బుధవారం | ఏప్రిల్ 03, 2024 | www.navatelangana.com

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



నవతెలంగాణ-రఘునాథపల్లి

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో సమావేశాలను ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీ స్థాయిలో ఏఎన్ఎంలు, ఆశాలకు శిక్షణ తరగతులు రెండు రోజుల్లో నిర్వహించాలని సూచించారు. హీట్ స్ట్రోక్ పై ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు తగినన్ని అందుబాటులో ఉంచాలని సిబ్బంది ఆదేశించారు. మందుల నిల్వల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఓపి సేవలు, రక్తపరీక్షలను సరైన విధంగా నిర్వహించాలని తెలిపారు. ఈ తనిఖీల్లో జనగామ ఆర్డీవో కొమురయ్య, తహసీల్దార్ వెంకన్న, డిఎంహెచ్ఓ హరీప్రాజ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-జనగామ

స్థానిక ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణకు పీవోలు, ఏపీవోలు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. శిక్షణను వంద శాతం విజయవంతం చేయాలన్నారు. మాక్‌పోలింగ్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ఫార్మ్-12లో సవరణలపై తగు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్ పని విధానాన్ని పరిశీలించి, సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనగామ ఆర్డీఓ కొమురయ్య, తహసీల్దార్ వెంకన్న, డీఎంహెచ్ఓ హరీష్ రాజ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌పై చర్యలు తీసుకోవాలి : సీపీఎం







నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

సీపీఎం నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జనగామ జిల్లా కలెక్టర్‌పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ స్మారక భవనంలో సీపీఎం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండల నాయకులు సోమ సత్యం అధ్యక్షత వహించగా రమేష్ పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన అంశాలపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు కలెక్టర్ కార్యాలయానికి సీపీఎం ప్రతినిధి బృందం వెళ్లడం జరిగిందన్నారు. అమర్యాదగా దురుసుగా ప్రవర్తించి అనుచిత వ్యాఖ్యలు చేయడం సీపీఎం కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సీపీఎం నేతలపై అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోని క్షమాపణలు చెప్పాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, నాయకులు మాసంపల్లి నాగయ్య, బెల్లి సంపత్, పనికెర రాజు, మూస్కు ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : జిల్లా కలెక్టర్ తన చాంబర్లో సీపీఎం నేతల పట్ల దురుసుగా ప్రవర్తించి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాను ఎన్నికల విధుల నుండి తప్పించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం బచ్చన్నపేట సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు సజావుగా సాగాలంటే దురుసుతనం ఉన్న జిల్లా కలెక్టర్‌ను ఎన్నికల విధులను నుండి తప్పించి జనగామ జిల్లాలో ఎన్నికలు సజావుగా సాగే విధంగా కేంద్ర ఎన్నికల సంఘం చూడాలన్నారు.

ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు రాజకీయ పార్టీ ఎన్నికలే అని రాజకీయ పార్టీ నాయకులకు ప్రజలకు సమయం ఇవ్వకుండా వారి యొక్క అనుమానాలను సందేహాలను నివృత్తి చేయకుండా ఎన్నికలు సజావుగా ఎలా సాగుతాయని ప్రశ్నించారు. ఈ విషయంపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రాతపూర్వకంగా జిల్లా కలెక్టర్‌పై మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు రామగళ్ల అశోక్, బైరగోని బాల రాములు, నాయకులు పర్వతం నరసింహులు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : సీపీఐ(ఎం) నాయకుల పట్ల దురుసుగా ప్రవర్తించిన జిల్లా కలెక్టర్‌ను తక్షణమే విధుల నుంచి తప్పించాలని సీపీఐ (ఎం) మండల కార్యదర్శి మునిగెల రమేష్ డిమాండ్ చేశారు.

మంగళవారం నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జరగబోయే లోకసభ ఎన్నికల నేపథ్యంలో పలు అంశాలపై జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి అయిన జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని వెళ్లిన సీపీఎం నాయకులను, కలెక్టర్ తన బాధ్యతలు మరచి తనను రాజకీయ పార్టీల నాయకులు కలవద్దని, కేవలం కంట్రోల్ రూంలోనే ఫిర్యాదులు ఇవ్వాలని, నేరుగా కలిసే అవకాశం లేదని, అసభ్య పదజాలంతో మాట్లాడిన కలెక్టర్ అహంకార ధోరణిని విడనాడి, ఎన్నికలు సజావుగా సాగడానికి వీలుకల్పించి, మర్యాద పూర్వకంగా నడుచుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొడేపాక యాకయ్య, మండల నాయకులు వంగపండ్ల సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నాయకులకు మతిభ్రమించింది

- ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

బీఆర్ఎస్ నాయకులకు మతి భ్రమించి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్ అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు చేస్తే ఒప్పు, కాంగ్రెస్ మాత్రం చేస్తే తప్పని మాట్లాడే ఆ పార్టీ నాయకులు గతం గుర్తు చేసుకోవాలని ఎద్దేవా చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేలుగా గెలిచి పార్టీ మారినప్పుడు పట్టని బీఆర్ఎస్ ఇప్పుడు గగ్గోలు పెట్టడం ఎంతైనా సిగ్గుచేటన్నారు. మంత్రిగా పాలకుర్తి నియోజక అభివృద్ధి చేసినామని చెబుతున్న దయాకర్ రావు ఎందుకు ఓడిపోయారో చెప్పాలని ప్రశ్నించారు. ప్రజాతీర్పును ఎవ్వరూమార్చలేరని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతుంటే అక్కసువెళ్లకక్కడం సబబుకాదని, బీఆర్ఎస్‌కి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చల్లా తిరుపతి, శ్రీనివాస్, వెంకటస్వామి, నరేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కావ్య గెలుపు తథ్యం : నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



వరంగల్ లోకసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా కడియం కావ్య గెలుపు తథ్యమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, డీసీసీబి చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి ధీమావ్యక్తంచేశారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలబడిన ఏకైక పార్టీ అని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు అమలు చేస్తూ, అందరి మన్ననలు పొందుతున్న ప్రభుత్వమని కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి పాలన దక్షతతో రాష్ట్రం సుభిక్షంగా ముందుకు సాగుతుందన్నారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ రైతులకు చేసింది ఏంలేదు

- కాంగ్రెస్ మండలాధ్యక్షులు కోళ్ల రవి గౌడ్

నవతెలంగాణ-రఘునాథపల్లి

ప్రభుత్వం మారిపోగానే బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రైతులపై ప్రేమ వలకబోసి మొసలి కన్నీరు కారుస్తున్నారని, ప్రభుత్వం రైతులకు బేడీలు వేసిన సంగతి మర్చిపోయారా..? అని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. ఎరువులు అందక, రైతులకు గిట్టుబాటు ధర లేక, వడ్లు కొనుగోలు చేయలేక ధర్నాలు చేసినప్పుడు ఎక్కడికి పోయారని, అలాగే కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నల్ల చట్టాలు తీసుకువచ్చి రైతుల నడ్డి విరిచి రైతులను తొక్కి చంపించిన ఘనత మీదేనని ఇప్పుడు రైతులకు మేమేదో చేసామని చెప్పుకుంటూ గత సంవత్సరం కాలంగా రైతులు ఉద్యమిస్తుంటే వారిని పట్టించుకున్న పాపాన పోలేదని, రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు తెలంగాణలో దిక్కులేదని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందన్నారు.

ఎమ్మెల్యే శ్రీహరి, కావ్యను కలిసిన ఎల్లయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్



స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను మంగళవారం హనుమకొండలోని క్యాంప్ ఆఫీసులో స్టేషన్‌ఘన్పూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థి అత్యధిక అత్యధిక మెజారిటీతో గెలుస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య, లక్ష్మి కుమారుడు కొడారి లోకేష్ జయంతి సందర్భంగా విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేశారు. కొడారి లోకేష్ జయంతి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రధాన ఉపాధ్యాయులు కిషన్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత తమ జీవితాల్లో ఎదురయ్యే కష్టాలను పాజిటివ్‌గా తీసుకొని ఆలోచించి పరిష్కరించుకోవాలని, ఆత్మహత్యలకు పాల్పడి కన్నవారి శోకానికి కారకులు కాకూడదని ఆయన సూచించారు.

భువనగిరి పార్లమెంట్ సమావేశాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-బచ్చన్నపేట

భువనగిరి పార్లమెంటు సమావేశాన్ని విజయవంతం చేయాలని వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు దూడల కనకయ్య గౌడ్ కోరారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య నాయకుల, కార్యకర్తల, ప్రజాప్రతినిధుల సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిలు పాల్గొంటున్న సందర్భంగా ఉదయం 11:00 గంటలకు సాయి ఫంక్షన్ హాల్, భువనగిరిలో జరిగే సమావేశానికి బచ్చన్నపేట మండలం బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నిఘానేత్రం చూస్తోంది జాగ్రత్త...!

నవతెలంగాణ-బచ్చన్నపేట



లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం కట్టుదిట్టం చేస్తుంది. ప్రధాన పార్టీలు సైతం తమ అభ్యర్థులను ప్రకటించి ప్రచారాలకు ఏర్పాటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో పరిమితికి మించి డబ్బు అక్రమ మద్యానికి అడ్డుకట్ట వేసేందుకు అధికారులు ఓ వాహనానికి నిఘా నేత్రం ఏర్పాటు చేసి బచ్చన్నపేట మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్లతో పాటు నర్మెట్ట, తరిగొప్పుల మండల కేంద్రాల్లో సైతం సభలు సమావేశాలు జరిగే ప్రాంతాల్లో నిత్యం వాహనం తిరుగుతూ ఏక్కడ ఎలాంటి సమావేశాలు జరిగిన ఆ ప్రాంతంలో అక్కడ జరిగే సందర్భాలను నిక్షిప్తం చేస్తూ ఉంటుందని, ఇది జీపీఎస్ కలెక్టరేట్‌కు అనుసంధానంతో కలిగి ఉందని అధికారి నాగేశ్వరరావు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని 50,000 కంటే ఎక్కువ నగదు రూపంలో తీసుకెళ్లి నట్లయితే వాటికి సంబంధించిన పత్రాలు తమ దగ్గర ఉంచుకోవాలని, లేనియెడల జప్తు చేయనున్నట్లు తెలిపారు.

పంచాయతీ స్థాయిలో చలివేంద్రాలు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

గ్రామ పంచాయతీ స్థాయిలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని,అందుకోసం క్షేత్రస్థాయిలో యాక్షన్ ప్లాన్ రూపొందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్‌తో కలిసి ఎంపిడిఓలు, ఎంపీఓలు, ఎంఎన్ఓలు, ఎంఓఎంబీ ఇంజనీర్లు, ఏఈలు, మండల సమాఖ్య అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఇచ్చిన ఉత్తర్వుల మేరకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ఈ రెండు నెలల్లోపు పాఠశాలల మరమ్మతుల పనులను వేగంగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వీఓలు పాఠశాలలను సందర్శించి సమస్యలను గుర్తించాలన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరకు రూ.



25,000 వరకు సంబంధిత సంఘాల ద్వారా అందిస్తామని, రూ. 25,000 నుంచి రూ.లక్ష వరకు ఎంపిడిఓలు ఆమోదించవచ్చని, రూ. లక్ష పైబడిన వాటికి జిల్లా కలెక్టర్ ఆమోదిస్తారని చెప్పారు. మిషన్ భగీరథకు సంబంధించి వేసవి కాలం దృష్ట్యా సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను రూపొందించాలన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

ప్రతి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పటికి, పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. వేయింగ్ మెషీన్‌లు, ప్యాడీ క్లీనర్లు, గన్నీ బ్యాగులను సరిచూసుకోవాలని, వాటిని సరైన విధంగా నిర్వహించాలని సూచించారు. అదే విధంగా వేసవి కాలం నేపథ్యంలో రైతులకు మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. అలాగే కొనుగోలు కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి మండలం నుంచి ఎంపిడిఓలు, ఎంపీఓలు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. మండల స్థాయిలో, గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రతి రెండు రోజులకోసారి సంబంధిత సిబ్బందితో సమీక్షించాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జెడ్పీ సీఈవో అనిల్ కుమార్, డీపీఓ వినోద్ కుమార్, డీఆర్డీఏ మొగులప్ప, డీసీఎస్ఓ రోజా రాణి, డీఎం సీఎస్ ప్రసాద్, డీఈఓ రాము, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రెండవ సారి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా దడిగే సందీప్, ధర్మభిక్షం

నవతెలంగాణ-జనగామ

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులుగా దడిగే సందీప్, ప్రధాన కార్యదర్శిగా ధర్మ భిక్షంలు రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని ఏకశిలా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ జిల్లా 3వ మహాసభలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ సభ్యులుగా 19 మందిని ఎన్నుకొని భవిష్యత్ కర్తవ్యాలపై మహాసభలో తీర్మానం చేశారు. జిల్లాలో ప్రధాన సమస్యలైన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఐటిఐలను ఏర్పాటు చేయాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని తీర్మానం చేసింది. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీకి నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి సందీప్, ధర్మ బిక్షములు మాట్లాడుతూ విద్యా రంగ సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామని, తమ ఎన్నికకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.



కలెక్టరేట్‌లో కంపుకొడుతోన్న మూత్రశాలలు..!

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా సచివాలయంగా పేరు ఉన్న కలెక్టరేట్‌లో పారిశుద్ధ్యం పడకేసింది. మూత్రశాలలు కంపు కొడుతున్నాయి. రోజుల తరబడి శుభ్రం చేసే వారే కరువయ్యారు. దీంతో పరిసరాల్లోని కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది ముక్కు మూసు కుంటున్నారు. కొట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనం నిర్వహణ సరిగా లేకపోవడంతో మురికి కూపంగా మారుతుంది. మొదటి అంతస్తులో ఓ మూలన ఉన్న బాత్రూంలు అత్యంత అధ్వాహన్నంగా ఉన్నాయి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి, జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులకు, జిల్లా ప్రణాళిక అధికారి కార్యాలయం పనిచేసే వారందరికీ అత్యవసర సమయంలో ఈ మూత్రశాలలే దిక్కు. శుభ్రం చేసి ఎన్ని రోజులు అయిందో కానీ పరిసరాల్లోని ప్రభుత్వ కార్యాలయాలకు సైతం ఆ దుర్గంధం వ్యాప్తిస్తోంది. అక్కడి కారిడార్‌లో నడవడానికి కూడా ఇబ్బందికరంగా ఉంది. కలెక్టరేట్‌లో కొన్ని ప్రాంతాల్లో ఉన్న మూత్రశాలల పరిస్థితి కాస్త మెరుగ్గా ఉన్నా, ఇక్కడ మాత్రం పరిస్థితి అధ్వాహ్నంగానే ఉందనే చెప్పాలి. పారిశుద్ధ్యం సరిగా లేని విషయాన్ని కలెక్టరేట్ పరిపాలన అధికారి (ఏవో) రవీందర్‌ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులో లేరు.

జనగామ జిల్లాకు పాపన్న పేరు నామకరణ చేయాలి

- కేజీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య

నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు నామకరణ చేయాలని కేజీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య డిమాండ్ చేశారు. జనగామ జిల్లా కేంద్రంలో మంగళవారం అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 314 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఐదు ఎకరాల భూమిని కేటాయించాలని, సర్దార్ సర్వాయి పాపన్న పేరుతో మ్యూజియం ఏర్పాటు చేసి ఆయన చరిత్రను నేటి తరాలకు తెలిసే విధానంగా చర్యలు తీసుకోవాలన్నారు. రఘునాథపల్లి మండల కేంద్రం నుండి కిలా షాపూర్‌కు వెళ్లే దారిలో పాపన్న కళాతోరణం ఏర్పాటు చేయాలన్నారు. పాపన్న ఏలిన కోటలను పర్యాటక కేంద్రాలుగా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బసవగాని మహేందర్, వడ్లకొండ వెంకటేష్, మార్క ఉపేందర్, బుసిగంపల సమ్మయ్య, పాముకుంట్ల కృష్ణమూర్తి, మండల నాయకులు బసవగాని బాలమల్లేష్,నారగోని లింగమూర్తి, బసవగాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-డెస్క్

బీఆర్ఎస్ రహిత నియోజకవర్గంగా పాలకుర్తిని తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుచున్నామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని పాలకుర్తి, ముత్తారం, గుడికుంట తండా, కొండాపురం గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్‌లు కమ్మగాని ఆంజనేయులుగౌడ్, మారం శ్రీనివాస్, లావుడియా మల్లు నాయక్, బానోతు మూర్తి, కూనూరు కృష్ణమూర్తిల ఆధ్వర్యంలో సుమారు 200 కుటుంబాలు కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, సమక్షంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ ఆధ్వర్యంలో హైదరాబాదులో గల గాంధీ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ చేరికల కమిటీ రాష్ట్ర కన్వీనర్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డిలు కలిసి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు లావుడియా భాస్కర్‌నాయక్,గుగ్గిళ్ళ ఆదినారాయణ, భూమా రంగయ్య, నలమాస రమేష్ గౌడ్, మాజీ ఎంపీపీ గడ్డం యాకసోమయ్య, నెమరుగొమ్ముల శ్రీనివాసరావు, కమ్మగాని నాగన్న గౌడ్, చిదురాల మార్కండేయ, గంగు పట్టాభి రామయ్య, బండి అయోధ్య, పొడిశెట్టి సత్తయ్య, పన్నీరు వెంకన్న, కత్తుల సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

6న మెడికల్ కళాశాలలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

స్థానిక మెడికల్ కళాశాలతో పాటు జిల్లా ఆసుపత్రిలో ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, సీనియర్ రెసిడెంట్ పోస్టుల భర్తీకి అర్హుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 మార్చి 31 వరకు లేదా రెగ్యులర్ పోస్టులు భర్తీ చేసే వరకు తాత్కాలిక ప్రాతిపదికన, కాంట్రాక్టు గౌరవ వేతనంతో విధులు నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అర్హతను బట్టి వేతనం ఉంటుందన్నారు. అనాటమీ, బయో కెమిస్ట్రీ, ఫిజియాలజీ, పాథాలజీ, హల్మనాలజీ, మైక్రో బయాలజీ, ఫోరెన్సిక్ మెడిసిన్, కమ్యూనిటీ మెడిసిన్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్, ఈఎన్టీ, అనస్టీసీయాలజీ, రేడియాలజిస్ట్, ఆర్థోపెటిక్, మానసిక వైద్యులు తదితదితర 36 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఈ నెల 6న చంపక్‌హిల్స్‌లోని మాతా శిశు సంరక్షణ ఆసుపత్రిలో రెండవ అంతస్తులో ప్రిన్సిపల్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ఒరిజినల్ ధృవీకరణ పత్రాలతోవాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు.

ఎన్నికల విధుల్లో నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

- స్టేషన్‌ఘనపూర్ ఆర్డీఓ డీఎస్ వెంకన్న

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్




లోక్‌సభ ఎన్నికల విధుల్లో భాగంగా పోలీస్ అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని స్టేషన్‌ఘనపూర్ ఆర్డీఓ డీఎస్ వెంకన్న అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో ఆర్డీఓ కార్యాలయంలో ప్రోహిబిషనరీ, ఎక్సైజ్ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ గ్రామాల్లో అక్రమ మద్యం సరఫరాను అరికట్టాలని సూచించారు. అక్రమంగా బెల్టు షాపుల్లో మద్యం విక్రయించినా ఉపేక్షించేది లేదన్నారు. ఎన్నికల కోడ్, నిబంధనలు పాటించని వారిపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.శ్రీజ

నవతెలంగాణ-ములుగు

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగే విధంగా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా వైద్య అధికారులతో కలిసి నెల వారి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగే విధంగా చూడాలని, వివిధ ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రికి వచ్చే వారికి వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని, మండలలలో ఉండే ప్రాథమిక వైద్య కేంద్రాల్లో వైద్యులు అందుబాటులో ఉండాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆశ వర్కర్స్ పాత్ర కీలకంగా ఉంటుందని, ప్రజలకు ఆరోగ్య సూత్రాల విషయంలో ప్రజలను అవగాహన పెంచే విధంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని, ఆశ వర్కర్స్‌కి ప్రత్యేకంగా శిక్షణ అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.గర్భిణీలవివరాలు ఏఎన్‌సి రిజిస్టర్‌లో నమోదు చేయాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రెగ్నెన్సీ క్యాలెండర్ ఏర్పాటు చేసుకోవాలని, వైద్యులు, సిబ్బంది హాజరు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో 108 వాహనాలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అలేం అప్పయ్య, ములుగు సామాజిక ఆసుపత్రి వైద్య అధికారి డాక్టర్ జగదీష్, సిహెచ్‌సి ఏటూర్‌నాగారం వైద్యాధికారి డాక్టర్ సురేష్, డిప్యూటీ డిఎంహెచ్ఓ ఏటూరునాగారం డాక్టర్ క్రాంతి కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్, డాక్టర్ రవీందర్ నాయక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



బాధ్యతాయుతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలి : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, పోలింగ్ నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనర్స్ చే నిర్వహించిన 2వ రోజు శిక్షణలో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొని వారికి పిపిటి ద్వారా అవగాహన కల్పించారు. ఓటింగ్ ప్రారంభంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, మాక్ పోలింగ్ నిర్వహించే విధానంలో జాగ్రత్తలు, సంబంధిత పోలింగ్ అధికారులు ఫామ్-22ను క్షుప్తంగా చదివి తప్పులు లేకుండా సరిచూసుకోవాలన్నారు. ట్రైనింగ్ పొందే అధికారులు సందేహం ఉన్నట్లయితే వారికి మరొకసారి అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, మాస్టర్ ట్రైనర్లు రాము, ప్రెసైడింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి బావుల పూడికతీత పనులు ప్రారంభం

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్‌లో ముంచుకొస్తున్న తాగునీటి పెద్దది నివారించేందుకు మునిసిపల్ ఆధ్వర్యంలో త్రాగునీటి బావుల పూడిక తీత పనులు ప్రారంభించినట్లు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఎర్రబోడు, హస్తినాపురం,మందకొమరంనగర్ కాలనీలో చేపట్టిన తాగునీటి బావుల పూడికతీయుత పనులను వైస్ చైర్మన్ మార్నేని వెంకన్నతో కలిసి పరిశీలించారు. పట్టణానికి సత్వర తాగునీటి సరఫరా కోసం ప్రణాళిక బద్దంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు డౌలాగర్ స్వాతి శంకర్, ఎడ్ల వేణుమాధవ్, పోతురాజు రాజు, కర్పూరపు గోపి, అంబాల శివకుమార్ పాల్గొన్నారు.



ఓపెన్ స్కూల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి : అదనపు కలెక్టర్ డేవిడ్

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో ఈ నెల 25 రోజు నుండి మే రెండవ వరకు నిర్వహించే తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ 10వ తరగతి ఇంటర్మీడియట్ ఓపెన్ పరీక్షలు థియరీ పరీక్షలు, అలాగే మే నెల 3 నుంచి 10 వరకు నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎం. డేవిడ్ అధికారులకు సూచించారు.మంగళవారం జరిగిన లైన్ డిపార్ట్మెంట్ అధికారుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణంలో ఓపెన్ ఎస్ఎస్సి పరీక్షల సెంటర్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జడ్పీహెచ్ఎస్ జమాండ్లపల్లి, తొర్రూరు పట్టణంలో జెడ్పిహెచ్ఎస్ తొర్రూర్ ఓపెన్ ఎస్ఎస్సి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు, ఇంటర్మీడియట్‌కు సంబంధించి మహబూబాబాద్ పట్టణంలో టిఎస్ఎంఎస్ అనంతారం, జెడ్పిహెచ్ఎస్ ఉన్నత బాలికల పాఠశాల మహబూబాబాద్, తొర్రూరు పట్టణంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ తొర్రూరు నందు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు టిఎస్ఎంఎస్ అనంతారమందు నిర్వహించబడును అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అలివేలు, జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు, డిపార్ట్మెంట్ అధికారులు ఓపెన్ టెన్త్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ మురారి శంకర్ రావు, ఏసీజీ మందుల శ్రీరాములు, తేజోన్నత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్

నవతెలంగాణ-మహబూబాబాద్

సైబర్ నేరాగల్ల మోసాల బారిన పడకుండా జిల్లా ప్రజలు జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాల నియంత్రణ కోసం పోలీస్ స్టేషన్ వారికి ప్రత్యేక ఫోన్ నంబర్లు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ పెరిగిపోతున్న టెక్నాలజీకి తగ్గట్టుగానే దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో జిల్లాలో సైబర్ క్రైమ్ యూనిట్ క్షేత్ర స్థాయిలో పని చేస్తుందని తద్వారా సైబర్ నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ సైబర్ నేర బాధితులకు మెరుగైన సేవలు అందించడానికి సైబర్ వారియర్స్‌కి ఒక మొబైల్ ఫోన్‌తో పాటు సిమ్‌ని అందించడం జరిగిందని తెలిపారు. జిల్లా పరిధిలో 18 పోలీస్ స్టేషన్లో 18 మంది సిబ్బందిని సైబర్ క్రైమ్ నేరాలను పరిష్కరించేందుకు కేటాయించినట్లు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య,సైబర్ క్రైమ్ డిఎస్పి శ్రీనివాస్, సైబర్ క్రైమ్స్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ కరుణాకర్, సైబర్ వారియర్ కానిస్టేబుల్స్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆపదలో 100 ను సంప్రదించండి

- షీ టీం ఎస్సై సునంద

నవతెలంగాణ-మహబూబాబాద్

మహిళలు విద్యార్థులు బాలికలు ఆపదలో ఉన్నప్పుడు 100 నెంబంకు డయల్ చేయాలని షీ టీం ఎస్సై సునంద తెలిపారు. మంగళవారం మహబూబాబాద్‌లో ఏహెచ్‌టియు యూనిట్ ఆధ్వర్యంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఫార్మసీ కళాశాలలో షీ టీంలో పట్ల అవగాహన కల్పించడం కల్పించి మాట్లాడారు. కొత్త జిల్లాల విభజన తర్వాత 2016 డిసెంబర్ 22న మహబూబాబాద్‌లో షీటీం ప్రారంభమైందని, మహిళలు ఆపద సమయంలో డయల్100, షీ టీమ్ నెంబరుకు సంప్రదించాలని తెలిపారు. మానవ అక్రమ వివాహ రవాణా, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ క్యూఆర్ కోడ్ పిటిషన్, సైబర్ నేరాల అండ్ సైబర్ సెక్యూరిటీ సేవలు, 1930, ఫోక్సో చట్టాల గురించి బాల్య గురించి అవగాహన కల్పించారు. షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935, 7901142009 కి తెలియచేసినచో తగిన చర్య తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జమాల్లపల్లి జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులువెంకటేశ్వర్లు, షీ టీం ఏఎస్ఐ ఆనందం,సిబ్బంది రమేష్, అరుణ, పార్వతి, ఊర్మిళ పాల్గొన్నారు.



ప్రజాస్వామ్యయుతంగా ఓటు వేయాలి

- తొర్రూర్ ఆర్డీవో నరసింహారావు

నవతెలంగాణ-మరిపెడ

ప్రలోభాలకు గురికా కుండా ప్రజాస్వామ్యయుతంగా ఓటు వేయాలని తొర్రూర్ ఆర్డీవో నరసింహారావు అన్నారు. మంగళవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అప్పికొండ కవిత అధ్యక్షతన ఓటర్లకు ఓటు వినియోగం-అవగాహన కార్యక్రమం (స్వీప్) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఓటు అవకాశాన్ని ప్రజాస్వామ్య యుతంగా ఉపయోగించుకొని సరైన నాయకులను చట్టసభలకు పంపించాలని, ఏలాంటి ప్రలోభాలకు, తాయిలాలకు లొంగకుండా స్వేచ్ఛగా మనం మన ఓటు హక్కును ఉపయోగించుకోవాలని, ఆ విధంగా అవగాహన కల్పించాలని కోరారు. గౌరవ అతిథి మరిపెడ మండల రెవెన్యూ అధికారి డి.సైదులు మాట్లాడుతూ విద్యార్థులు, యువత ఓటు హక్కు వినియోగించడంలో ముందుండాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ నేటి ప్రజా స్వామ్య తీరుతున్నలు పూర్తిగా మారిపోయాయని, ఓటు హక్కును ప్రలోభాలకు లొంగకుండా వేయలేని పరిస్థితిని ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కల్చర్ అధికారి జె.మరియయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

హస్తం గూటికి బీఆర్ఎస్ నాయకులు





- అయోమయంలో ఎర్రబెల్లి, అందరి చూపు యశస్విని, ఝాన్సీ వైపు

నవతెలంగాణ-తొర్రూరు

పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి నాయకత్వం, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలన భేష్ అంటు నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు వేయి మంది గాంధీభవన్‌లో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం హస్తం గూటికి చేరుకున్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని పలు మండలాల నుండి బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో మంగళవారం గాంధీభవన్‌కు తరలివెళ్లి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.పాలకుర్తి నియోజకవర్గంలో కారు పార్టీని ఖాళీ చేసే దిశగా పావులు కదుపుతున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డిలు పాలకుర్తి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, వివిధ హోదాల్లో ఉన్న చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు సుమారు వేయి మంది ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ డోర్‌లు తెరుస్తాం పాలకుర్తి బీఆర్ఎస్‌ను ఖాళీ చేస్తాం ఊరూర చేరికలు కాంగ్రెస్ కండువాలు కప్పే పండుగ చేస్తాం అని అన్నారు. పాతవాళ్ళు ఎవరూ అనవసరంగా పరేషాన్ కాకండి.. మీరు పడిన కష్టం మాకు తెలుసు.. మీ వెంట మేము ఉంటాము పార్టీకోసం కష్టపడండి ఎంపీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో లక్ష మెజారిటీ అందించాలి ఆ దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఝాన్సి రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధమండలాల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ మంత్రి ఎర్రబెల్లి అనుచరులు

తొర్రూర్ రూరల్ : మండలంలోని హరిపిరాల గ్రామ మాజీ సర్పంచ్ రావుల మమత జగదీశ్వర్ రెడ్డి, గుర్తురు మాజీ సర్పంచ్ మోత్కూరి రవీంద్ర చారి, మాటేడు మాజీ సర్పంచ్ వల్లపు శోభ యాకయ్య, ముగ్గురు ఎంపీటీసీలు సోమారం ఎంపీటీసీ మునిగేటి శోభ, అరిపిరాల ఎంపిటిసి వల్లపు మల్లయ్య గోపమ్మ వెంకటాపురం ఎంపిటిసి సుజాత రాజేందర్, సోమవారం బీఆర్ఎస్ లీడర్ శ్రీనివాస్ రెడ్డి, లింగాల వెంకట్ నారాయణ గౌడ్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాజీ డైరెక్టర్ తదితరులు పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాదరావు, పట్టణాధ్యక్షులు సోమ రాజశేఖర్, అనుమాండ్ల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా కలప అక్రమ రవాణా..!

- వాల్టాకు తూట్లు... చెట్ల నరికివేత
- పట్టపగలే పోలీస్ స్టేషన్ ముందు నుంచి కలప తరలింపు

నవతెలంగాణ-దంతాలపల్లి

కలప అక్రమ రవాణా దళారులకు కాసుల పంట కురిపిస్తుంది. మండలంలో కలప అక్రమంగా వాహనాల్లో తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పర్యవేక్షించాల్సిన అటవీ, పోలీసు, రెవిన్యూ అధికారులు అటు వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. దీంతో నిబంధనలకు విరుద్ధంగా కలపను అక్రమంగా రవాణా చేస్తున్నారు. మానవ మనుగడకు ప్రభుత్వం చెట్ల పెంపకానికి హరితహారంలో ఒకవైపు చేపడుతుండగా మరోవైపు కొంతమంది దళారులు చెట్లను నరుకుతూ రాత్రి సమయాల్లో అక్రమంగా తరలిస్తూ పర్యావరణానికి తూట్లు పొడుస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా చెట్లను నరకడంతో పర్యావరణానికి హాని తలపెడుతున్నారు. వాతావరణ సమతుల్యతను కాపాడే చెట్లను నరికి వేయడంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అడవుల్లో ఉండాల్సిన వన్యప్రాణులు గ్రామాల్లోకి వస్తున్నాయి. కోతులు ఊళ్లకు రావడం కూడా ఒక కారణం. ఇటుక బట్టీలకు, బొగ్గుల తయారీకి విచ్చలవిడిగా చెట్లను నరికి కాల్చి వేస్తుండడంతో పొగ, విపరీతమైన దుమ్ము, ధూళి వాతావరణ కాలుష్యం ఏర్పడుతుంది. గ్రామాల్లో దళారులు చెట్లను నరికి వాటికి ఆయా గ్రామాల శివారులో డంపు చేసి రాత్రికి రాత్రి పట్టణాలకు తరలిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతోంది.

కొరవడిన అధికారుల పర్యవేక్షణ...



మండలంలో బొడ్లడ, నర్సింలపేట, దంతాలపల్లి మండలంలోని తూర్పు తండా, రామంజపురం, వివిధ గ్రామాల శివారులో ఇటుక బట్టీలను నిర్వహిస్తున్నారు. వీటికి అక్రమంగా కలపను వినియోగిస్తున్నారు. బొగ్గు తయారు చేసే వారికి ఇటుక బట్టీల వ్యాపారులకు కనీసం కౌన్సిలింగ్ ఇవ్వకపోవడంపై పర్యావరణ ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అటవీశాఖ అధికారులు నామ మాత్రంగా దాడులు నిర్వహిస్తున్నారు.

కలప అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా : కరుణాకర్, ఎస్ఐ

కలప అక్రమ రవాణాపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా పెడతాం. అటవీ శాఖ అధికారులతో కలప అక్రమ రవాణా బొగ్గు బట్టీలకు కలప తరలింపు చెట్ల నరికివేతపై నిరంతరం నిఘా కొనసాగుతుంది. అనుమతిలేకుండా కలప అక్రమ రవాణా జరుపుతున్న బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం.

ఘనంగా సర్వాయి పాపన్న వర్ధంతి







నవతెలంగాణ-బయ్యారం

పోరాట యోధుడు సర్దార్ పాపన్న అని మండల గౌడ సంఘ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా మండల గౌడ సంఘ నాయకులు పాపన్న విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ తొలి తరం బహుజన పోరాట యోధుడు, బహుజన విప్లవ వీరుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు.

తొర్రూరు : విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం అని గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి వేడుకలను అమరవీరుల స్తూపం వద్ద నిర్వహించారు. పాపన్న విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, గోపా నాయకులు పెదగాని సోమయ్యగౌడ్, శామకూరి ఐలయ్య గౌడ్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న నిజాం నవాబు దోపిడీకి, అక్రమంగా వసూలు చేస్తున్న పన్నులకు, వ్యతిరేకంగా పరిపాలన కొనసాగించాడని అన్నారు. ఆయన స్ఫూర్తితో రాబోయే కాలంలో బహుజన రాజ్యాధికారం దిశగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సంయుక్తంగా కలిసి ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కంఠమహేశ్వర పరపతి సంఘం నాయకులు పెరుమాళ్ళ రమేష్ గౌడ్, కోటగిరి కుమార్ గౌడ్, చీకటి శ్రీనివాస్ గౌడ్, పంపాల రాము గౌడ్, నిమ్మల శేఖర్ గౌడ్, చీకటి రమేష్ గౌడ్, తాళ్లపల్లి బిక్షం గౌడ్, గట్టు కమలాకర్ గౌడ్, రావుల సదానందం గౌడ్, గట్టు ప్రభాకర్ గౌడ్, రావుల యాదగిరి గౌడ్, కప్పల సోమయ్య గౌడు, జలగం రామ్మూర్తి గౌడు, మాచర్ల వెంకన్న గౌడ్, రాయిశెట్టి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ : పట్టణ కేంద్రంలోని సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం జరిగిన సమావేశంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు. నిజాం కోటలు బద్దలుకొట్టి తెలంగాణలో ప్రజాపాలన కోసం పాటుపడిన వ్యక్తి పాపన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మరిపెడ మండలాధ్యక్షులు కట్టోజు గంగాధర్, ఓబీసీ మండలాధ్యక్షులు సొంటి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రవి నాయక్‌కు అస్వస్థత

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మండలం వెంకట్య తండా చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్ మంగళవారం బిపి పెరిగి అస్వస్థతకు గురయ్యారు. ఆయనను ఖమ్మం జిల్లా సంకల్ప ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ ఆయనను పరామర్శించారు. అంతేగాక ఆయన ఆరోగ్యాన్ని పరీక్షించారు. పరిస్థితి నిలకడగానే ఉందని, భయపడాల్సిన అవసరం లేదని ధైర్యంగా ఉండాలన్నారు.

వేసవిలో ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

- డిప్యూటీ డిఎంహెచ్వో మురళీధర్

నవతెలంగాణ-దంతాలపల్లి

మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వేసవికాలంలో తీసుకోవాల్సిన ఆరోగ్య సూత్రాల కరపత్రాన్ని మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ మురళీధర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యం తమ తమ పనులకు వెళ్లేవారు ఉదయం 6 నుంచి 11 గంటలలోపు పనులు ముగించుకొని ఇళ్లకు చేరుకోవాలి. తలకు రుమాలు ధరించాలి. ఉప్పు మజ్జిగ, కొబ్బరి నీళ్లు, గ్లూకోజ్, లేదా ఓఆర్ఎస్ ద్రావణాన్ని తాగించాలి. ప్రాథమిక చర్యలు చేసిన వెంటనే దగ్గర్లో ఉన్న ఆస్పత్రులకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి చైతన్య, సిహెచ్ఓ బాలాజీ నాయక్, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, శ్రీనివాస్, వినోద్, వెంకటరమణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





ఎండిన పంటలకు ప్రభుత్వం పరిహారం ఇవ్వాలి : బీఆర్ఎస్ నేతల డిమాండ్

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో ఎండిన పంటలకు ఎకరాకు 25 వేలు నష్టపరిహారం, పంటలకు నీళ్ళు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నీటి నిర్వహణ, విద్యుత్ వైఫల్యమే వల్లే పంట నష్టం జరిగిందన్నారు. కేసీఆర్ పొలం బాట పట్టకే సర్కారు పంటల విషయంలో కళ్ళు తెరిచిందన్నారు. బీఆర్ఎస్ పోరాటాల వల్ల రైతులకు కొంత ఊరటనిచ్చిందన్నారు. వడగళ్ళు, ఎండిన పంటలకు ఎకరాకు 25 వేల రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. పంటలకు ఇస్తామన్న బోనస్ యసంగి పంటలకు ఇచ్చి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఎకరాకు 15 వేల రూపాయలు రైతులకు, కౌలు రైతులకు వెంటనే ఇవ్వాలన్నారు. రైతులకు 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ హామీల విషయంలో ఎలాంటి చర్చకైనా బీఆర్ఎస్ సిద్ధం అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం రాజకీయాలు మాని రైతులను ఆదుకోవాలని, రైతులకు మేలు చేస్తే మేము అడ్డుకోమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, మర్రి రంగారావు, బానోత్ రవి కుమార్, మున్సిపల్ చైర్మన్ రాం మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మర్నేని వెంకన్న, బజ్జూరి పిచ్చిరెడ్డి, ఎండీ ఫారీద్, నజీర్ అహ్మద్, ఊకంటి యాకుబ్ రెడ్డి, మందుల రఘు తదితరులు పాల్గొన్నారు.



స్టోన్ క్రషర్ మిల్లుపై చర్యలు తీసుకోవడంలో కాలయాపన చేస్తున్న అధికారులు..?

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని అర్పణపల్లి గ్రామం శివారులో ఉన్న సద్గురు స్టోన్ క్రషర్ మిల్లు పక్కనే ఉన్న సర్వే నంబర్ (22)లో మన్నెకుంట చెరువు శిఖరము ఎఫ్‌టిఎల్, బాపర్ జోన్ పరిధిలో క్రషర్ మిల్లు, చెరువు శిఖరంలో విద్యుత్ ట్రాన్స్ఫారం, బోరు బావి, అక్రమ బిల్డింగ్ నిర్మాణం చేసారని జిల్లా కలెక్టర్‌కి గ్రీవెన్స్‌లో అర్పణపల్లి గ్రామ యువకుడు గంధం భరత్, రైతులు గంధం సంతోష్, సతీష్, మహిళా రైతు గంధం భారతమ్మ గ్రామ యువకులు ఆధారాలతో ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ కేసముద్రం తహసీల్దార్‌కి చరవాణిలో సంప్రదించగా సద్గురు స్టోన్ క్రషర్ మిల్లుపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా రైతులకు ఇబ్బంది కలగవద్దని వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే కేసముద్రం తహసీల్దార్ సద్గురు స్టోన్ క్రషర్ మిల్లును సర్వేయర్‌తో పరిశీలన చేయగా ఇరిగేషన్ డీఈ, కేసముద్రం తహసీల్దార్‌కు మన్నెకుంట చెరువు శిఖరం ఎఫ్టిఎల్, బాపర్ జోన్ పరిధిలో అక్రమంగా బోర్, విద్యుత్ ట్రాన్స్ఫారం, అక్రమ బిల్డింగ్ నిర్మించారని, వాల్టయాక్ట్ చట్టం 2002చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని నోటిస్ జారీ చేశారు. దాదాపుగా 3నెలలు అవుతున్న కేసముద్రం తహసీల్దార్‌కు ఎన్ని సార్లు మొరపెట్టుకున్న పట్టికుకోవడం లేదని, ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు స్పందించి సద్గురు స్టోన్ క్రషర్ మిల్లును సిజ్ చేయవలసిందిగా అర్పణపల్లి రైతులు కోరుతున్నారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్ స్పందించి రెవెన్యూ అధికారులపై చట్టరీత్య చర్య తీసుకోవాలని వేడుకుంటున్నారు.



మోకాళ్ళ మురళీ కృష్ణను గెలిపించాలి

- న్యూడెమోక్రసీ కేంద్ర నాయకులు చిట్టిపాటి, సాదినేని పిలుపు

నవతెలంగాణ-బయ్యారం

పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ (ఎస్టి) పార్లమెంటు స్థానం నుండి సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ అభ్యర్థిగా మోకాళ్ళ మురళీకృష్ణను పోటీకి నిలపామని, ఆయనను గెలిపించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, సాదినేని వెంకటేశ్వరరావులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని విబిటి ఫంక్షన్ హాల్‌లో జరిగిన జిల్లా స్థాయి పార్టీ ముఖ్య కార్యకర్తల సదస్సులో వారు మాట్లాడుతూ గత సంవత్సరం డిసెంబర్ నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో రెండు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీలు కలిసి పోటీచేసిన విషయం అందరికీ తెలిసినదేనని, ఈ పార్లమెంటు ఎన్నికల్లోనూ కలిసి ఉమ్మడిగా ప్రచార క్యాంపెయిన్ కొనసాగించాలని రెండు పార్టీలు భావించాయని వారన్నారు. కేంద్రంలో అధికారం నెరపుతున్న నరేంద్ర మోడీ సర్కార్ రాజ్యాంగ సంస్థలను తన గుప్పిట్లో పెట్టుకుని ప్రతిపక్ష రాజకీయ పార్టీలను, ప్రత్యర్థులను నిర్బంధానికీ గురిచేస్తుందని, ప్రజలు పుట్టెడు కష్టాల్లో, దారిద్ర్య పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతుంటే ఏమాత్రం పట్టించుకోని నరేంద్ర మోడీ బిజెపి సర్కార్ దేశంలో మెజారిటీ మతస్తులైన హిందూ ప్రజలను మతోన్మాదంతో రెచ్చగొట్టి మరోసారి అధికారంలోకి రావాలని కలలు కంటుందన్నారు. బిజెపిని, దాని మిత్రులను ఈ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపు నిచ్చారు. మహబూబాబాద్ పార్లమెంటు స్థానంలో పోటీచేస్తున్న మోకాళ్ళ మురళీకృష్ణను గెలిపించాలని, తద్వారా ఈ ప్రాంత విప్లవోద్యమానికి తగిన మద్దతునివ్వాలని వారన్నారు. జడ సత్యనారాయణ, శివ్వారపు శ్రీధర్, ఇడంపాక శ్రీశైలంల అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, పార్లమెంటు అభ్యర్థి మోకాళ్ళ మురళీ క్రిష్ణలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా సంఘాల నాయకులు ఊకె పద్మ, ఆగబోయిన నర్సక్క, సనప పొమ్మయ్య, మాధంశెట్టి నాగేశ్వర రావు, ఏపూరి వీరభద్రం, నేతకాని రాకేశ్, తుడుం వీరభద్రం, రామగిరి బిక్షం, బట్టు చైతన్య, బోనగిరి మధు, వజ్జ సమ్మక్క, యాదగిరి యుగేందర్, గజ్జి లింగన్న, కొటెం అచ్చన్న, బట్టు నాగేశ్వరరావు, కొట్టం అంజయ్య, కొమంరెళ్ళి సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని గుర్తురు గ్రామంలో జరిగింది గుర్తురు గ్రామానికి చెందిన గుద్దేటి నరసయ్య (41) అనే వ్యక్తి గత కొంతకాలంగా గొర్రెల వ్యాపారం చేస్తూ నష్టపోయి ఆర్థిక ఇబ్బందులతో కొంతకాలంగా సతమతమవుతూ ఈ క్రమంలో తాగుడుకు బానిసై ఏ పని చేయకుండా తిరుగుతూ సోమవారం ఇంట్లో నుండి బయటకు వెళ్లి జీవితంపై విరక్తితో చనిపోతున్నానని కుటుంబ సభ్యులకి ఫోన్ ద్వారా చెప్పగా మృతుడి కుటుంబ సభ్యులు రాత్రంతా వెతికినప్పటికీ దొరకలేదు మంగళవారం గుర్తూరు శివారు రోడ్డు వెంబడి చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందినట్లు, మృతుని భార్య గుద్దేటి సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
బుధవారం | ఏప్రిల్ 03, 2024 | www.navatelangana.com

ప్రజల్లో ధైర్యం నింపేందుకే ఫ్లాగ్ మార్చ్

చిట్యాల సిఐ మల్లేష్



నవతెలంగాణ-గణపురం

ప్రజల్లో ధైర్యం నింపెందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని చిట్యాల సిఐ మల్లేష్ అన్నారు. మంగళవారం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, ప్రశాంత వాతావరణంలో లోక్ సభ ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. గ్రామం లోని ప్రధాన రహదారి వెంట తిరుగుతూ ప్రజలకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, వారిలో ధైర్యాన్ని నింపే విధంగా ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మల్లేష్ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, పోలీసులు ఎల్లవేళలా ప్రజల కోసం పనిచేస్తారని అన్నారు. ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో గణపురం ఎస్ఐ మచ్చ సాంబమూర్తి, సీఆర్పీఎఫ్ సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

టెండర్ కం బహిరంగ వేలం

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలోని శ్రీ మందరగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించి శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా పూజా సామాగ్రి, ప్రసాదం అమ్ముకొని హక్కు, టెంట్ హౌస్ వంట సామాగ్రి సమకూర్చడం తోపాటు సౌండ్ సిస్టం ఏర్పాటు చేయుటతతకు ఈనెల 5వ తేదీన 11 గంటలకు ఫీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు దేవస్థానంఇన్చార్జిఈవో శ్రీనివాస్ పూజారి నవీన్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీరామనవమి వార్షిక జాతర సందర్భంగా వేలం పాటలో పాల్గొనువారు ధారావత్తు రుసుము చెల్లించి వేలంలో పాల్గొనాలని తెలిపారు. కొబ్బరికాయలు, పూజా సామాగ్రి,లడ్డు పులిహోర ప్రసాదం అమ్ముకొనుటకు ధారావత్తు రుసుము 30 వేలు గా, టెంట్ హౌస్ వంట పాత్రలు సమకూర్చుట సౌండ్ సిస్టం ఏర్పాటు చేయు వారి ధారావత్తు రుసుము 2వేలు గా నిర్ణయించినట్లు వెల్లడించారు. ఆసక్తి కలవారు ధారావత్తు రుసుము చెల్లించి ఐదవ తేదీన ఉదయం 11 గంటలకు గ్రామపంచాయతీ మహదేవపూర్ లో హాజరుకావాలని తెలిపారు. వివరాలకు9441771305,9640131263 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.



యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

భూపాలపల్లి డీఎస్పీ ఏ.సంపత్ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

యువత మద్యానికి పదార్థాలకు బానిస కావుతది భూపాలపల్లి డిఎస్పి ఏ సంపత్ రావు సూచించారు . జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు భూపాలపల్లి మండలంలోని గోర్లవెడు తండా లో మంగళవారం తెల్లవారు జామున కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ... రాబోవు పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకావాలన్నారు. ప్రజల కోసమే పోలీసులు పనిచేస్తారని, గ్రామాల్లో యువత గంజాయి, మద్యం, గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు అతి వేగంగా, అజాగ్రత్తగా నడపవద్దని కోరారు. వీటితో కలిగే ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. తమ పై వేధింపులను మహిళలు నిర్భయంగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని, కొందరు తండా వసూలు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని తమ దష్టికి వచ్చిందని, ఇలాంటివి పునరావతం కావద్దని డిఎస్పి అన్నారు., వాహనాలు నడిపే వారు అన్ని ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్డెన్ సెర్చ్ లో సరైన పత్రాలు లేని 11 ద్విచక్ర వాహనాలు, నంబర్ ప్లేట్ లేని 10 టూ వీలర్ లను, 35 లీటర్ల గుడుంబా, సుమారు 500 లీటర్ల పానకం సీజ్ చేసి, ఇద్దరి పై కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్, ఎస్సై సుధాకర్, గణపురం ఎస్సై సాంబమూర్తి, రేగొండ ఎస్సై రవికుమార్, సిఆర్పిఎఫ్ టిఎస్ఎస్పి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



రైతులకు సాగునీరు అందించి ఆదుకోవాలి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

కలెక్టర్ కు వినతి

నవతెలంగాణ-భూపాలపల్లి

సాగునీరు లేక పంటలు ఎండిపోయి రైతులు సంక్షోభ లో చిక్కుకున్నారని, రైతులకు సాగునీరు అందించే ఆదుకోవాలని బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి డిమాండ్ చేశారు.భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాను కలిసి జిల్లా రైతుల పక్షాన బి ఆర్ ఎస్ జిల్లాపార్టీ అధ్యక్షు రాలు గండ్ర జ్యోతి రెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటలకు ప్రతి క్వింటకు అదనంగా రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు.ప్రపంచంలోనే అతి పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం మన భూపాలపల్లి జిల్లాలోనే ఉన్నదని, గత 4,5 నెలల నుండి కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిన పిల్లర్ల పై అధికార పార్టీ చేస్తున్న రాజకీయం లు ఆపి ప్రాజెక్టు మరమ్మత్తు పై దష్టి సారించి వెంటనే ఇప్పటికైన కాపర్ డ్యాం నిర్మించి జిల్లా సాగునీరు,తాగు నీరు విడుదల చేసి జిల్లా రైతాంగం కళ్ళలో ఆనందం చూడాలని,కరువు నుండి కాపాడాలని భూపాలపల్లి జిల్లా ప్రజల పక్షాన, రైతుల పక్షాన కోరుతున్నాం అని అన్నారు. ఇప్పటికి కైనా ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకోకుంటే 6 న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిరసనదీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, జిల్లానాయకులు కల్లెపు రఘుపతిరావు, నరసింహారావు, , ప్రజా ప్రతినిధులు,జడ్పీటీసీ లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగించాలి

గౌడ సంఘం జేఏసీ చైర్మన్ బుర్ర రమేష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

బడుగు బలహీన వర్గాల తాడిత పీడిత జనాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గౌడ సంఘం జేఏసీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి ఆత్మబలి దాన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి గౌడ సంఘంల జేఏసీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న 30 ంవత్సరాలు బడుగు బలహీన వర్గాల కుల మతాలకు అతీతంగా సుపరి పరిపాలన అందించాడని గుర్తు చేశారు.నాడు గోల్కొండ కేంద్రంలో 12 మందితో తయారైన సైన్యం తయారు 8 సంవ త్సరములు పాలించి 21 కోటలను నిర్మించి పరిపాలన కొనసాగించాడని అన్నారు. ఆగస్టు 18 1650 జన్మించి 1910లో సంవత్సర మొగలు సైన్యం చుట్టుముట్టిన ప్పుడు వారి చేతిలో బలి పశు కావద్దని పాపన్న చేతిలోని బల్లెం తీసుకొని ఆత్మ బలిదానం చేసుకున్న వీరుడు ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్నఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి గౌడ సంఘం జేఏసీ కమిటీ నాయకులు బుర్ర కుమారస్వామి గౌడ్, తాటి అశోక్ గౌడ్, పులి వేణు గోపాల్ గౌడ్,పరకాల సమ్మయ్య గౌడ్, బొల్లెపల్లి జగన్ గౌడ్, మాటూరు రవీందర్ గౌడ్, నాగపురి సమ్మయ్య గౌడ్, బుర్ర రాజయ్య గౌడ్, బుర్ర సదానందం గౌడ్, కోల రాజమల్లు గౌడ, పానుగంటి శ్రీనివాస్ గౌడ, సుక్క బాలరాజు గౌడ్, ఆకుల రమేష్ గౌడ్, జిల్లా గౌడ సంఘం యూత్ నాయకులు బుర్ర రాజు గౌడ్, బుర్ర మనోజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ఖర్చుల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలి

ఎన్నికల్లో డబ్బు మద్యం పంపిణీ పై పటిష్టమైన నిఘా ఉంచాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేష్ మిశ్రా





నవతెలంగాణ-భూపాలపల్లి

భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. మంగళవారం సమీకత కలెక్టర్ కార్యాలయంలో ఫ్లయింగ్ స్క్వాడ్, వ్యయ నోడల్ అధికారులు, వీడియో సర్వేలెన్సు బందాలు, వీడియో వ్యూయింగ్ బందాలు, అకౌంటింగ్ బందాలు, మానిటరింగ్ సెల్, కాల్ సెంటర్, స్టాటిక్ సర్వే లైన్స్ బందాలు, వ్యయ మానిటరింగ్ సెల్ బందాలు తహసిల్దారులు, ఎంపీడీవోలు, సెక్టార్ అధికారులు, నోడల్ అధికారులతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా మాట్లాడుతూ .... భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఎన్నికల విధులలో ఉన్న ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలు, ఎన్నికల వ్యయ పరిశీలకులు, వీడియో సర్వేలెన్సు బందాలు వీడియో వ్యూయింగ్ బందాలు, అకౌంటింగ్ బందాలు, మానిటరింగ్ సెల్, కాల్ సెంటర్, స్టాటిక్ సర్వే లైన్స్ బందాలు, వ్యయ మానిటరింగ్ సెల్ బందాలు కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహిస్తూ నిష్పక్షపాతంగా అభ్యర్థుల ఖర్చుల వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు.జిల్లాలో వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జరిగే సభలు, సమావేశాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, కరపత్రాలు పంపిణీ, వీఐపీలు పాల్గొనే బహిరంగ సభలు వాటికి అయ్యే ఖర్చు వివరాలను నిషితంగా పరిశీలించి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు అభ్యర్థి ఖాతాలో నమోదు చేయాల న్నారు.ఏప్రిల్ 18వ తేదీ నుండి నామినేషన్ల ప్రక్రియ మొదలవబోతుండడంతో ప్రతి బందం అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అనుమానాలు ఉన్న జిల్లా ఎన్నికల అధికారిని సంప్రదించాలన్నారు. ఎంపీడీవోలు తమ మండల స్థాయిలో ప్రతిరోజు జరుగుతున్న వివిధ పార్టీల కార్యకలాపాల గురించి తెలియజేయాలని మద్యం, యువతకు క్రీడా సామగ్రి, బహుమతులు ఇతరత్రా వస్తువులు పంపిణీ చేసి ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉన్నందున ప్రతి వాహనాన్ని నిశిత తనిఖీ చేయాలన్నారు. సెక్టార్ అధికారులు తమ సెక్టార్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పోలింగ్ కేంద్రాలలో కావలసిన మౌలిక వసతుల కల్పన వివరాలను సంబంధిత తహసిల్దార్ కు అందజేసి పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ రోజు కంటే ముందుగానే సమాచారం అందించాలన్నారు. భూపాలపల్లి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించిన వివరాలను పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారికి అందజేయాలని భూపాలపల్లి జిల్లాలోనే ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఒకవేళ ఉద్యోగులు తమ స్వగ్రామంలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయవలసి వస్తే మే 3వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఒకరోజు సాధారణ సెలవులను మంజూరు చేస్తామన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలలోని గ్రామాల ప్రధాన కూడళ్లలో సి-విజిల్ వినియోగానికి సంబంధించిన పోస్టర్లను ఏర్పాటు చేయాలని ఏ రాజకీయ పార్టీకి చెందిన అభ్యర్థులైనా, నాయకులైన ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, పిర్యాదు దారుల వివరాలు గోప్యముగా ఉంచుతామని, పిర్యాదు వచ్చిన 100 నిమిషాలలో టీములు తనిఖీలు చేపట్టి రుజువైన పక్షంలో చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్డీవో మంగీలాల్, డి.ఎస్ డిఎస్పీ సంపత్ రావు, నోడల్, సెక్టార్, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, వి ఎస్ టి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులకు అప్పలసరి హాజరు కావాలి

లోక్ సభ ఎన్నికలు నిర్వహణకు పోలింగ్ విధులు కేటాయించిన పిఓ, ఎపిఓలు ఈ నెల 4, 6వ తేదీల్లో నిర్వహించనున్న శిక్షణా తరగతులకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ర్యాండ మైజేషన్ ద్వారా విధులు కేటాయించిన పీఓ, ఏపీఓ లకు విధులు కేటాయింపు ఉత్తర్వులు ప్రతులు జారీ చేశామన్నారు. విధులు కేటాయించబడిన పిఓలు, ఏపీఓలు ఉదయం 9 గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భూపాలపల్లి అలాగే మాంటిసోరి హై స్కూల్, భూపాలపల్లి నందు రిపోర్టు చేయాలని ఆయన తెలిపారు. విధులు కేటాయించిన పీఓలు, ఎపిఓలకు ఎలాంటి మినహాయింపులేదని తప్పనిసరిగా శిక్షణకు హాజరుకావాలని, గైర్హాజరు అయితే ఎన్నికల సంగం నిబంధనలు మేరకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. శిక్షణ కేంద్రంలోనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కొరకు జారిచేసిన ఫారం 12 తో పాటు ఎపిక్ కార్డు మరియు విధులు కేటాయించిన ఉత్తర్వుల జిరాక్స్ ప్రతిని అందచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ఒకే కుటుంబం. ఒకే లక్ష్యం.. ఒకే గమ్యం...

కానరాని సింగరేణి నినాదం

కార్మికులకు కంచాలలో... అధికారులకు అరిటాకులలో

నవతెలంగాణ -కోల్ బెల్ట్ :

సింగరేణి రిటైర్డ్ కార్మికుల విషయంలో సింగరేణి నినాదమైన ఒకే కుటుంబం ఒకే లక్ష్యం ఒకే గమ్యం ఆచరణ, కనబడటం లేదని కార్మిక వర్గాల్లో సర్వత్రా విమర్శలు నెలకొన్నాయి. తమ ప్రాణాలను పణంగా పెట్టి కార్మికులు భూగర్భ గనుల్లోకి దిగి చీకటి సూర్యులు ప్రపంచానికి వెలుగులు పంచడమే కాక సింగరేణి యాజమాన్యం సాధించే లాభాలకు ముఖ్యకారకులు కార్మికులు. 30, 40 సంవత్సరాలు సరైన గాలి, వెలుతురు లేని ప్రకతి విరుద్ధమైన ప్రదేశంలో భూగర్భ గనిలో పనిచేసి అనేక రోగాలను ముఖ్యంగా ఊపిరితిత్తులకు సంబంధించిన శ్వాస కోస వ్యాధులను, కీళ్ళకు సంబంధించిన ఎముకల వ్యాధులను, గుండె సంబంధిత వ్యాధులను అధిక మొత్తంలో కార్మికులు డబ్బు మాట దేవుడెరుగు గానీ రోగాలను మాత్రం తమ ఆస్తిగా సంపాదించుకుంటారు. దీనికి తోడు కాయ కష్టం చేసిన కార్మికులు తమ బాధనుండి ఉపశమనం పొందడానికి ఆల్కహాల్ ను అలవాటుగా మార్చుకొని లివర్ సంబంధిత వ్యాధులను కూడా మూటగట్టుకుంటున్నారు, ఇంతటి ప్రమాదకర రోగాలతో సహ సహజీవనం చేసే సింగరేణి కార్మికులకు సర్వీస్ లో ఉన్నంతకాలం సింగరేణి ఆసుపత్రి, రోగం శతి మించితే ప్రైవేట్ కార్పొరేట్ వైద్యశాల వైద్యం అందుతుంది. పదవీ విరమణ పొందిన కార్మికులకు సింగరేణి యాజమాన్యం 40 వేల రూపాయలు తీసుకొని 8 లక్షలు విలువ చేసే సిపిఆర్ఎంఎస్ హెల్త్ కార్డులను భార్యాభర్తలకు అందజేస్తుంది. పదవి విరమణ పొందిన నుండి వారి జీవిత కాలం పాటు ఎనిమిది లక్షల రూపాయలు భార్యాభర్తలకు వర్తిస్తుంది. నేటి పరిస్థితులలో గట్టిగా ఒక రోగం వస్తే కార్పొరేట్ వైద్యశాలల్లో లక్షల్లో బిల్లు అలవోకగా అవుతున్నాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మనుషులంతా ఒక్కటే అయినప్పుడు వారికి వచ్చే రోగాలు దాదాపు ఒకేలా ఉంటాయి కానీ లాభాలకు కారణమైన కార్మికులకు 40 వేల తో ఎనిమిది లక్షల రూపాయల హెల్త్ కార్డు, అదే 40 వేల రూపాయలతో అధికారులకు 25 లక్షల రూపాయల హెల్త్ కార్డు, వ్యత్యాసం ఎందుకని కార్మికులు యాజమాన్యాన్ని ప్రశ్నిస్తున్నారు. సింగరేణిలో ప్రధాన భూమిక పోషించే



కార్మికులకు కంచాలలో ... అధికారులకు అరిటాకులలో వడ్డించే చందంగా యాజమాన్యం వ్యవహరిస్తున్నదని కార్మికుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఇన్కమ్ టాక్స్ విషయంలో కూడా కార్మికులకు, అధికారులకు యాజమాన్యం వ్యత్యాసం చూపిస్తున్నది. కార్మికులు రూపాయి రూపాయి ఇన్కమ్ టాక్స్ చెల్లిస్తూ ఉంటే, అధికారులకు మాత్రం అలవెన్స్ లపై రాయితీ కాకుండా అధికారుల ట్రాన్సుర్ సమయంలో ట్రాన్స్ఫర్ అలవెన్స్, ఇంటి ముస్తాబు విషయంలో అధిక మొత్తంలో యాజమాన్యం చెల్లిస్తున్నదని కార్మికుల్లో సర్వత్రా చర్చనీయాంశమైంది.

వ్యత్యాసాలు రూపుమాపాలి : కంపేటి రాజయ్య,

సీఐటియు భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి



ఒకే కుటుంబం ఒకే లక్ష్యం ఒకే గమ్యం నినాదంతో సాగే సింగరేణిలో అధికారులు, కార్మికుల మధ్య జీతభత్యాలలో వ్యత్యాసం వేరుగాని సంక్షేమానికి సంబంధించిన ముఖ్యంగా హాస్పిటల్ విషయంలో వ్యత్యాసాన్ని తొలగించాలి. గుర్తింపు , ప్రాతినిధ్య సంఘాలు వారి సొంత పనులపై కాకుండా కార్మిక సంక్షేమంపై దష్టి సారించి, కార్మికుల పక్షాన, కార్మిక హక్కుల పరిరక్షణకై పోరాడాలి.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీని ఓడించాలి

విసికె, సీపీఐ(ఎంఎల్)

నవతెలంగాణ-చిట్యాల

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ నిలబెట్టిన ఎంపీ అభ్యర్థులను ఓడించాలని విముక్త చిరుతల పార్టీ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి అంబాల అనిల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్, అంబేద్కర్ యువజన సంఘం విసికె చిరుతల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మచ్చ దేవేందర్,తో మారేపల్లి మల్లేష్, పుల్ల మల్లయ్య పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ నరేంద్ర మోడీ రానున్న ఎన్నికల్లో 400 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అనంతరం మండలం కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వివిధ పార్టీలు, సంఘాల నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళి ఇప్పించారు.బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని తీసేసి, మనుధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగంగా తీసుకు రావాలని చూస్తున్నారని, దానికే హిందూ రాజ్యమని పేరు పెడుతున్నారని ఆయన అన్నారు. హైదరాబాదు ఉప్పల్ లో దళిత జర్నలిస్టుల మీద బిజెపి దాడిని విసికె ఖండిస్తున్నదని, హింసను ప్రేరేపించడం, బలహీన వర్గాల మీద దాడులు చేయడమే మనువాదమని ఆయన అన్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో



బిజెపిని చిత్తచిత్తుగా ఓడించి, విసికె అభ్యర్థి మచ్చదేవేందరును గెలిపించాలని ఆయన కోరారు. బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ మొన్నటిదాకా బిఆర్ఎస్ లో వుండి బిజెపిని వ్యతిరేకించాడని, రాజ్యాంగం వుండాలో తీసెయ్యాలో స్పష్టంగా చెప్పి ఓటు అడగాలని ఆయన డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి అన్ని ప్రజాస్వామిక శక్తులు ఏకమై బిజెపిని ఓడించాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో అంబేద్కర్ యువజన సంఘం చిట్యాల మండలం అధ్యక్షులు సరిగోమ్ముల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం

నవతెలంగాణ మహదేవపూర్

ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ పొందిన శ్రీ పి.బుచ్చిరెడ్డిగారిని జిల్లా విద్యాధికారి రామ్ కుమార్ మరియు ఉపాధ్యాయ బందంమంగళవారం ఘనంగా సన్మానించారు. వారి యొక్క జీవితం భావి ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయమని జిల్లా విద్యాశాఖ అధికారి కొనియాడారు .ఈ కార్యక్రమంలో ఏసీజీఈ రవీందర్ రెడ్డి ఏఎంఓ లక్ష్మణ్ ఎంపీడీవో ఏ. ప్రసాద్, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు సుభాకర్ రెడ్డి డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు పసుల శంకర్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బి. రాజిరెడ్డి, మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంఘ నాయకులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



గర్భిణీ స్త్రీల పట్ల జాగ్రత్తలు పాటించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్

నవతెలంగాణ-భూపాలపల్లి

గర్భిణి స్త్రీలు, బాలింతల పట్ల జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్ వైద్య అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మాత మరణాలు, శిశు మరణాల పై మెడికల్ ఆఫీసర్లు సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాత, శిశు మరణాలు నమోదు పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆశాలు, ఏఎన్ఎంలు విధిగా గర్భిణీ స్త్రీలను బాలింతలను గహ సందర్శన చేసి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలను 12 వారాల లోపు నమోదు చేయాలని వారికి రెండు టీడీ వ్యాక్సినేషన్లు ఇవ్వాలని, ఐరన్ క్యాల్షియం మందులు అందించాలని సూచించారు. తల్లులకు పాలిచ్చు పద్ధతులను వివరించాలని పిల్లలకు పడుకొని పాలు ఇవ్వరాదని తెలిపారు. శిశు మరణాలను మాత మరణాలను తగ్గించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కొమురయ్య, పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ శ్రీదేవి పిఓ సిహెచ్ఐ డాక్టర్ ప్రమోద్ కుమార్, డెమో శ్రీదేవి, పీహెచ్సీ వైద్యాధికారులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండల కేంద్రంలో బస్టాండ్ వద్దగ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం చలి వేంద్రాన్ని ఇన్చార్జ్ ఎంపీడీవో ప్రసాద్ ప్రారంభించారుఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎండాకాలం ఎండలు తీవ్రంగా ఉండడం తో వడగాడుపుతొ ప్రజలతో పాటుప్రయాణికులు ఇబ్బందులు దష్టిలో పెట్టుకొని ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టుఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శిసమ్మయ్య సిబ్బంది పాల్గొన్నారు

రామాలయ కమిటీ అధ్యక్షుడిగా నగేష్

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని చల్లగరిగ గ్రామ అయోధ్య రామయ్య ఆలయ కమిటీ అధ్యక్షుడిగా మార్క నగేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆలయ మాజీ అధ్యక్షులు కామెడీ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మంగళవారం ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. కాగా ఉపాధ్యక్షులుగా బొడ్డు అశోక్, దావూ తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సంఘ సురేష్, కోశాధికారిగా సంఘ కుమారస్వామి, సహాయ కార్యదర్శిగా బిల్లా ఆదిరెడ్డి, కార్యవర్గ సభ్యులు దూదిపాల మహేందర్ రెడ్డి, కన్నెబోయిన కుమారస్వామి, కొనుపుల రాకేష్, కడారి రమేష్, సిరిపెల్లి మొగిలి, వంకిడి రవీందర్, పల్లెర్ల మధు, నాగుల సదయ్యలను ఎన్నుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి రేగొండ మండలం ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులుగా సామల తిరుపతి రెడ్డి

నవతెలంగాణ-రేగొండ



ఉమ్మడి రేగొండ మండలం ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులుగా సామల తిరుపతి రెడ్డి (ఆంధ్రజ్యోతి) నియమించినట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పట్టెం కోటి లింగం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కోటి లింగం మాట్లాడుతూ జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం కోసం అందరం కలిసి కట్టుగా పని చేసేందుకు కషి చేద్దాం అని అన్నారు. తిరుపతి రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి కషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకటేష్, ఉపాధ్యక్షులు బండి కమలాకర్, కోశాధికారి రహీమ్ పాషా, సంయుక్త కార్యదర్శి అంబాల రవీందర్, సభ్యులు బోయినిరాజు పాల్గొన్నారు.

శ్రామిక రాజ్య స్థాపనే సర్వాయి పాపన్నకు నివాళి

- కేజీకేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెబోయిన రవిగౌడ్



ములుగు : మొగల్ సామ్రాజ్య వాదులను గడగడాలదించిన సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని అయన స్ఫూర్తితో మరింత పోరాటాలను ముందుకు తీసుకొని పోతామని కేజీకేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెబోయిన రవిగౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం314 వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా హాజరైన రవిగౌడ్ మాట్లాడుతూ ప్రతి జిల్లా కేంద్రంలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలను ప్రభుత్వం తక్షణమే ఏర్పాటు చేయాలని, పాపన్న ఏలిన 21 కోటలను ప్రభుత్వం పర్యాటక కేంద్రాలుగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఎన్నికల ముందు కల్లు గీత కార్మికులకు ఇచ్చిన హామీలుతక్షణమే అమలు చేయాలని, సమస్యల పరిష్కారం కొరకు సర్వాయి పాపన్న స్ఫూర్తితో కల్లు గీత కార్మికులు పోరాటలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దొమ్మటి సదయ్య గౌడ్, పైడిమల్ల భరత్ గౌడ్, కుదురు వీరస్వామి గౌడ్,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి, జిల్లా కమిటీ సభ్యులు జాగాటి రవితేజ, నాయకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు మెరుగైన సేవలు అందించాలి : ఎస్పీ శబరీష్

నవతెలంగాణ-ములుగు



సైబర్ వారియర్స్‌కు చరవాణి జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ అందించారు. సైబర్ క్రైమ్ బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అదనపు డీజీపీ శిఖా గోయల్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి పోలీస్ స్టేషన్లలో సైబర్ వారియర్స్‌ని ఏర్పాటు చేసి వారికి ప్రత్యేక చరవాని, సిమ్‌లని కేటాయించారు. ఇందులో భాగంగా ములుగు జిల్లా సైబర్ వారియర్స్‌కి ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ చరవాని, సిమ్‌లను మంగళవారం అందచేసి, టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా ఎన్సిఆర్పి (సైబర్ పోర్టల్)లో ఫిర్యాదు చేసిన బాధితులు వారి ఫిర్యాదు స్టేటస్ తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1930కి కాల్ చేస్తే వెంటనే ఆ కాల్ సంబంధిత పోలీస్ స్టేషన్ సైబర్ వారియర్‌కి వెళ్తుందన్నారు. దీని ద్వారా బాధితులకు తమ ఫిర్యాదు స్టేటస్ తెలుసుకోవడానికి సులభతరం అవుతుందని జిల్లా ఎస్పీ అన్నారు. ఏదైనా సైబర్ క్రైం సంబంధించిన సహాయం కోసం నేరుగా పోలీస్ స్టేషన్ సైబర్ వారియర్స్ నంబర్స్‌కి సంప్రదించవచ్చిన తెలిపారు. ములుగు 8712657427, వెంకటాపుర్ 8712657418, పస్రా 8712657425, తాడ్వాయి 8712657426, ఏటురునాగారం 8712657420, కన్నాయిగూడెం 8712657419, మంగపేట 8712657417, వాజేడు 8712657416, పేరూరు 8712657414, వెంకటాపురం 8712657415 నెంబర్‌లను కేటాయించారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ సందీప్ రెడ్డి, ఇన్స్పెక్టర్ యాసిన్ వారి సిబ్బంది జహురుద్దిన్, శ్రీకాంత్, ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.

యాదాద్రి దేవస్థానంలో చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన



ములుగు : శ్రీ శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి చేతుల మీదుగా ప్రతిష్టాపన జరిగిన యాదాద్రి జిల్లా భువనగిరి మానేపల్లిహిల్స్‌లోని స్వర్ణగిరి (యాదాద్రి తిరుమల దేవస్థానం) వెంకటేశ్వర స్వామి ఆలయంలో మార్చి 31న జరిగిన నృత్య పుష్పాంజలి కార్యక్రమంలో ములుగుకు చెందిన ముగ్గురు చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. శ్రీ వాగ్దేవి వాద్య సంగీత కళా నృత్య సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకులు శ్రీ నాగేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి 'నృత్య పుష్పాంజలి' కార్యక్రమం నిర్వహించగా హన్మకొండ నుంచి 20 మంది చిన్నారులు, ములుగుకు చెందిన ముగ్గురు చిన్నారులు తమ ప్రదర్శనలు ఇచ్చారు. "రామాయ శబ్దం'లోని రామాయణ ఘట్టం నృత్యంను గంద్రకోట సుమన శ్రీ, గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డులోని నృత్యంను గంద్ర కోట శ్రీజ, గోపాలకృష్ణుడి స్వాగత నృత్యంను గంద్రకోట అక్షయలు విడివిడిగా ప్రదర్శించారు. వారికి ఆర్గనైజర్ నాగేంద్ర యాదవ్, హన్మకొండ హంపి కళా నాట్య నిలయం వ్యవస్థాపకులు పెండ్యాల జయశ్రీ చేతుల మీదుగా నాట్య రవళి అవార్డులు, ప్రశంసా పత్రాలను అందించారు. చిన్నారుల కూచిపూడి నృత్యం భక్తులను ఆకట్టుకుంది. గత ఆరు సంవత్సరాలుగా ఈ చిన్నారులు కూచిపూడి నృత్య విద్యను అభ్యసిస్తూ డిప్లమా కోర్సు అభ్యసిస్తున్నారు. చిన్నారుల నృత్య ప్రదర్శన పై కళాభిమనులు, స్థానికులు అభినందనలు తెలిపారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి : కలెక్టర్ త్రిపాఠి

నవతెలంగాణ-తాడ్వాయి



జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తాడ్వాయి మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు శిక్షణ తరగతుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. అనంతరం యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రైతులు తమ పంటకు మద్దతు ధర సాధించడానికి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కొనుగోలు కేంద్రాలకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పంట తీసుకొని రావాలని తెలిపారు. ధాన్యం విక్రయించే సమయంలో రైతులు తమ ఫోన్ నెంబర్‌ను ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతాకు లింక్ చేసి తీసుకుని రావాలని, ధాన్యం విక్రయించే సమయంలో ఓటిపి కోసం సెల్ ఫోన్ తీసుకుని రావాలని, ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం బ్యాంక్ ఖాతా పుస్తకం తమ వెంట తీసుకుని రావాలని అన్నారు. వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొని, సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు కేటాయించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ జి, జిల్లా సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, డిఏవో విజయ్ చంద్ర , డిసిఓ సర్దార్ సింగ్, గిరిజన సహకార సంస్థ మేనేజర్ దేవా, స్థానిక ఎమ్మార్వో తోట రవీందర్, ఎల్‌డి యం.రాజ్ కుమార్, మండల వ్యవసాయ శాఖ అధికారి పోరిక జైసింగ్, పిఏసిఎస్ సీఈవో స్వాతి తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించిన కార్యదర్శి సుజన



దంతాలపల్లి : మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామపంచాయతీలో గత కొన్ని రోజుల నుంచి మంచినీటి కొరత అధికంగా ఉంది. ఈ విషయంపై అధికారులతో మాట్లాడి గ్రామ పంచాయతీ కార్యదర్శి సుజన పరిష్కరించారు. గ్రామంలో గతంలో ఉన్న బోర్‌కి మోటార్‌ను అమర్చి నూతన పైపులైను ద్వారా గ్రామ ప్రజల నీటి కష్టాలు తొలగించారు. ఈ సమస్య తనకు తెలియగానే అతి తక్కువ సమయంలోనే గ్రామంలో నీటి కొరతను కొంత మేరకు పరిష్కరించినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బోనస్ కోసం పోరుబాట.. రైతు ఉద్యమం చేపడతాం

- జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ-ములుగు



రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాలని లేనిపక్షంలో రైతుల పక్షాన నిలబడి ప్రభుత్వంపై పోరాటం చేస్తాం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి, జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు రైతులకు మద్దతు ధర కల్పించాలంటూ మంగళవారం కలెక్టరేట్ సూపరింటెండెంట్ రాజ్ కుమార్‌కి వినతి పత్రం అందించారు. అనంతరం బడే నాగజ్యోతి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రస్తుతం ఉన్న మద్దతు ధరపై క్వింటాల్‌కు బోనస్‌గాఅదనంగా రూ. 500 ఇస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు నెరవేర్చలేదు. జిల్లా అంతట రైతాంగం తీవ్ర దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని సాగునీళ్ల లేక పంటలు ఎండిపోతున్నాయని రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని పంటలు కాపాడుకోవడానికి వేలాది రూపాయలు ఖర్చు చేసి బోర్లు వేసిన ప్రయోజనంలేదని, చెరువులను నింపకపోవడంతో భూగర్భజలాలు అడుగంటిపోయాయని, పొట్టకచ్చిన పొలాలు పశువుల మేతగా మారాయని, కండ్ల ముందే పంటలు ఎండిపోతుంటే రైతులు కన్నీరు మున్నీరవుతున్నామని, కరెంటు కోతలు కూడా రైతులను ఆగం చేస్తున్నాయని, మోటార్లు కాలిపోతున్నాయని, అర్ధరాత్రి ఇచ్చే కరెంటుతో మోటార్లు పెట్టడానికి పోయి రైతులు విద్యుత్ షాకులతో చనిపోతున్నారని అన్నారు. ఎరువులు విత్తనాల కోసం అన్నదాతలు అప్పులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం చేయాలని అన్నారు. ఇది కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు మాత్రమే. అన్నం పెట్టే రైతు కష్టాలలో ఉన్నప్పుడు ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత. నష్టపోయిన రైతుకు సర్కారు మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉన్నది. కానీ ప్రభుత్వం స్పందించడం లేదు. ప్రజాపాలన అంటే ఇదేనా... ఇది ప్రజా పాలన కాదు. అసమర్ధత పాలన. కాంగ్రెస్ మాటలకు మాత్రమే పరిమితం కావడం. ఆరు గ్యారంటాల పేరుతో ప్రజలను మోసం చేస్తూ పూటకో మాట మాట్లాడుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలు కారణంగా నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని అందించని ఎడల రైతుల పక్షాన దీక్షలు చేపడతామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల ప్రధాన కార్యదర్శి భూక్య మురళి, మాజీ గ్రంథాల చైర్మన్ పోరిక గోవింద నాయక్, ఎంపీటీసీలు, గొర్రె సమ్మయ్య, సానికొమ్ము రమేష్ రెడ్డి, జాటోత్ లాలూ నాయక్, జిల్లా నాయకులు, వేములపల్లి బిక్షపతి, బైకని ఓదెలు, గండి కుమార్, ఆకుతోట చంద్రమౌళి, వంకుడోతు రాందాస్,రాణాప్రతాప్, మాజీ మండలాధ్యక్షులు గరిగే రఘు, బీఆర్ఎస్ నాయకులు అన్న తిరుపతి, దూడ బోయిన శ్రీనివాస్, ఎండి కాసిం, భూక్య జంపన్న, కొండ బోయిన దిలీప్, చొప్పరి మహేందర్, నాజర్ ఖాన్, జాటోత్ జితేందర్, సురేష్ రెడ్డి, నక్క రాజు, తదితరులు పాల్గొన్నారు.



వేసవి జాగ్రత్తలపై అవగాహన

నవతెలంగాణ-నెల్లికుదురు

వేసవికాలంలో ప్రతి ఒక్కరు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు స్థానిక ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ, ఎస్ఐ కానుగుల క్రాంతి కిరణ్, ఎంపీడీవో బాలరాజు డిప్యూటీ తహసిల్దార్ తరంగిణి తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో బుధవారం మండల టాస్క్ ఫోర్స్ సమావేశంలో వడగాలిలో వడదెబ్బ హెల్త్ ఎడ్యుకేషన్‌పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు స్థానిక వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణార్జున ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తప్పనిసరి పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ కే.వెంకటేశ్వర్లు,సూపర్వైజర్ జి.రవి, సిబ్బంది షాహిన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని బోరు నర్సాపురం గ్రామంలో రేపు నిర్వహించ తల పెట్టిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి పార్టీ శ్రేణులుఅధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కో ఆర్డినేటర్ కర్రి నాగేంద్రబాబు పిలుపు నిచ్చారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రేపు జరగబోయే ఈ సమావేశానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి (అనసూయ) సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ వస్తున్నారని, పార్టీ శ్రేణులు హాజరై జయప్రదం చేయాలని నాగేంద్రబాబు కోరారు.

కుమ్మరి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి : సేగ్యం గణేష్

దంతాలపల్లి : కులవృత్తి జీవనధారంగా కుటుంబ జీవనాన్ని ఆరకోర సంపాదనతో తమ జీవితాలను నెట్టుకొస్తున్న కుమ్మరులకు వెంటనే కుమ్మరి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మహబూబాబాద్ జిల్లా కుమ్మరి సంఘం మండల యువజన నాయకులు గణేష్ సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని కులాలకు కులవృత్తుల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిందన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన అనంతరం ఇచ్చిన హామీ మేరకు బీసీ కులాల్లో కేవలం 14 కులాలకు మాత్రమే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినప్పటికీ అందులో కుమ్మరి కులం లేకపోవడం దురదృష్టకరమన్నారు. చేతివృత్తుల ఆధారంపై జీవనం కొనసాగిస్తున్న కుమ్మరి కళాకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిచో కుమ్మరులు అంతా ఏకమై రానున్న రోజుల్లో ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కాంగ్రెస్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం : నరేందర్

మంగపేట : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని యూత్ కాంగ్రెస్ మండల శాక అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో యూత్ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నరేందర్ మాట్లాడుతూ కేంద్రంలో ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వమే రానుందని, ఇందిరమ్మ రాజ్యం సాకారం కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని అందుకోసం కార్యకర్తలు శ్రమించాలని పిలుపు నిచ్చారు. దేశంలోని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ గెలుపును కోరుకుంటున్నారని, యువత అనుకుంటే ఏదైనా సాధించగలమని, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రతి యువకుడు ముందుకు రావాలని, లేదంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉందని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బలరామ్ నాయక్‌ను అత్యధిక మెజారీటితో గెలిపించుకుని రాహుల్ గాంధికి బహుమతిగా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుర్సమ్ రమేష్, మండల ప్రధాన కార్యదర్శి చెట్టుపల్లి ముకుందం, జిల్లా యువజన నాయకులు ఉజ్వల్, యూత్ మండల గౌరవ అధ్యక్షులు భానుచందర్, యూత్ నాయకులు మద్దెల ప్రవీణ్,మూగల చంటి, పల్నాటి సంతొష్, బొడ జయరాజు ఎల్పి కిరణ్, ఎడ్ల నరేష్, బూర్గుల సతీష్, చీమల శ్రీను, మల్యాల నరేష్, బిలపాటి నరేష్, కుమార్, సతీష్, నరేష్, రాజు పాల్గొన్నారు.

మరిపెడలో మందుబాబుల వీరంగం



మరిపెడ : మండల కేంద్రంలో మంగళవారం ముగ్గురు యువకులు మద్యం మత్తులో యువకులు వీరంగం సృష్టించారు. సుమారు 2 గంటల పాటు వీరు స్థానికంగా హల్చల్ చేస్తుండటంతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వారిని సముదాయించేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో మత్తులో ఉన్న యువకులు పోలీసులు, స్థానికులపై ఎదురుదాడికి దిగారు. అంతటితో ఆగకుండా రహదారిపై వచ్చే వాహనాలకు అడ్డు వెళ్తు రాళ్లతో దాడికి దిగారు. దీంతో పోలీసులు చేసేది లేక స్థానికుల సహాయంతో వారిని తాళ్లతో బంధించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ముగ్గురు ఖమ్మం జిల్లాకు చెందిన వారుగా తెలుస్తోంది.

గంజాయి రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులు అరెస్ట్



నవతెలంగాణ-మల్హర్‌రావు

గంజాయి రవాణా చేస్తూ అడ్డంగా నలుగురు వ్యక్తులు పోలీసులకు పట్టుబడ్డారు. కాటారం డివిజన్ పరిధిలో గంజాయి రవాణ చేస్తున్నారనే సమాచారం మేరకు నిఘా పెట్టి మంగళవారం కాటారంపోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులను పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు. కాటారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగార్జునరావు, సబ్ ఇన్‌స్పెక్టర్ అభినవ్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గంజాయిని అక్రమ రవాణా చేస్తున్నారన్న సమాచారంతో కాటారం పోలీస్ అధికారుల బందం సిబ్బంది బయ్యారం గ్రామ శివారు ప్రాంతానికి వెళ్లారు. అక్కడ నలుగురు వ్యక్తులు అనుమానస్పదంగా ఉండడం పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేస్తుండగా అప్రమత్తమైన పోలీసులు నలుగురు వ్యక్తుల్ని పట్టుకున్నట్లుగా తెలిపారు. ఈ నలుగురు వ్యక్తులను సాక్షుల సమక్షంలో విచారించగా వీరు కాటారం గ్రామానికి చెందిన మాడెం ప్రవీణ్ కుమార్, గంట పరిపూర్ణం, బయ్యారం గ్రామానికి చెందిన జగజ్జంపుల విష్ణు, కొత్తపల్లి గ్రామానికి చెందిన సోదరి సునీల్ లు నలుగురు కలిసి గత కొంతకాలంగా సరిహద్దు రాష్ట్రమైన మహారాష్ట్రలో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద గంజాయిని కొనుగోలు చేసి సేవిస్తూ మిగతాది కాటారం మండలంలోని చుట్టుపక్కల గ్రామాల్లో విక్రయిస్తున్నట్లు తెలిపారు. నలుగురు యువకులను అక్కడికక్కడే అరెస్టు చేసి వీరి వద్ద నుంచి రూ.12 విలువచేసే 430 గ్రాముల ఎండిన గంజాయిని స్వాధీనం చేసుకొని కాటారం పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి మంగళవారం జ్యుడీషియల్ రిమాండ్ కోసం భూపాలపల్లి కోర్టులో హాజరు పరిచి జైలుకు తరలించినట్టు పోలీసులు తెలిపారు. ఎవరైనా గంజాయి రవాణా చేసిన, విక్రయించిన, సేవించిన, గంజాయి పండించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎన్నికల్లో లబ్ధికే కేసీఆర్ అసత్య ఆరోపణలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవడానికి మాజీ సీఎం కేసీఆర్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్‌పార్టీ సేవాదళ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నకిరేకంటి మోహన్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదారణ చూసి ఓర్వలేకనే కేసీఆర్ అవాస్తవాలు మాట్లాడుతున్నారని నకిరేకంటి మోహన్ గౌడ్ ధ్వజమెత్తారు. మంగళవారం హనుమకొండలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్లే వచ్చాయనడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట వాడి పోవడానికి, ఎండిపోవడానికి కూడా తేడా తెలియని పెద్ద రైతు మన కేసీఆర్ అని ఏద్దేవా చేశారు. జనగామ జిల్లాలో 1.80లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా, అందులోని లక్ష ఎకరాల్లో వరి పంట వారం రోజుల్లోకోయడానికి సిద్ధంగా ఉందని, గుంట భూమి కూడా ఎండిపోలేదని తెలిపారు. జనగామలో 190 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎందుకు ఏర్పాటు చేస్తున్నారాని కెసిఆర్ తెలుసుకోవాలన్నారు. గత ప్రభుత్వంకంటే మా ప్రభుత్వములో కరెంటు సరఫరా బాగున్నదని మోహన్‌గౌడ్ చెప్పారు. ఎక్కడైనా కరెంటు రాలేదని కేసీఆర్ నిరూపిస్తారాఅని సవాల్ విసిరారు.

పెయింటర్స్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పర్వతగిరి

శ్రీ అభయాంజనేయ పెయింటర్స్ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నిక సోమవారం ఏకగ్రీవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి విచ్చేసి మాట్లాడుతూ మండలంలో పెయింటర్స్ అందరూ కలిసి పనిచే యాలని కూలి రేట్లు తదితర అంశాలు ఈ మహాసభలలో నూతననిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. వీటి ప్రకారమే అందరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కమిటి అధ్యక్షుడు శివారెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం పెట్టి నన్ను ఎన్నుకున్న వారందరికీ కృతజ్ఞతలు అధ్యక్ష పదవికి తను న్యాయం చేకూరాలని పనిచేస్తున్నాను. గౌరవ అధ్యక్షులుగా చిదురు తిరుపతి, బరిగెలవెంకటేశ్వర్లు, అధ్యక్షులుగా పుల్ల శివారెడ్డి, ఉపాధ్యక్షులుగా నరుకుడు కుమార స్వామి, ఆర్మూర్ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా చిన్న పెల్లి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా బొట్ల యాకయ్య, కార్యదర్శిగా బొట్ల రమేష్ కోశాధికారిగా జిల్లా రమేష్ రంగు శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులుగా గాదరి నాగరాజు, సంకినేని అనిల్, బొక్కల భరత్, సలహాదారులుగా ముత్యాల సునీల్ ఎన్నికయ్యారు.

వడదెబ్బ తగులకుండా జాగ్రత్తలు తప్పనిసరి

- మండల వైద్యాధికారి డాక్టర్ స్పందన

నవతెలంగాణ-ఆత్మకూరు



రోజురోజుకు ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉంటూసరైన జాగ్రత్తలు పాటించాలని మండల వైద్యాధికారి డాక్టర్ స్పందన సూచించారు. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో బయటకు వెళ్ళకపోవడం మంచిదని అన్నారు. ఎండ తీవ్రత పెరిగి తీవ్రమైన వేడి గాలులు విచడం వలన వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంటుంది. బయటకు వెళ్ళినప్పుడు ఎక్కువగా నీరు, పానీయాలు, కొబ్బరి నీళ్లతాగాలి. గొడుగు తలకి, రుమాలు చుట్టుకోవాలి కాటన్ దుస్తులు ధరించడం మంచిదని అన్నారు.

వడదెబ్బ లక్షణాలు ....

వడదెబ్బ తగిలినట్లయితే తీవ్రమైన తలనొప్పి, శరీర ఉష్ణోగ్రత పెరగడం, నాలుక ఎండిపోవడం, అపస్మారక స్థితిలోకి వెళ్లడం జరుగుతుంది. వీరిని వెంటనే చల్లటి ప్రదేశానికి తీసుకెళ్లి ఒంటిమీద దుస్తులు వదులు చేసి తడి బట్టతో తుడవాలి ఫస్ట్ ఎయిడ్ కోసం 108 కి కాల్ చేసి దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని కోరారు. ఎండ తీవ్రత దష్ట్యా ప్రజలకు అందుబాటులో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో ఆశా కార్యకర్తలు దగ్గర ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని ఆమె తెలిపారు.

కడియం కావ్యను కలిసిన టాస్ నాయకులు

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కడియం కావ్యను సోమవారం సాయంత్రం ప్రకటించినందున మంగళవారం ఉదయం హన్మకొండలోని కడియం శ్రీహరి నివాసం లో కడియం కావ్యకు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య నాయకులతో కలసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల యూత్ నాయకులు బోయిని రవికుమార్‌యాదవ్, ప్రైవేటు టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రవాణాపై అవగాహన పెంచుకోవాలి

నవతెలంగాణ-గణపురం



మండలం కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్‌స్కూల్‌లో మంగళవారం ఏ హెచ్ టి యు భూపాలపల్లి జిల్లా ఇంచార్జి ఇన్స్పెక్టర్ రవీందర్ అధ్వరంలో, విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు పిల్లల పై జరుగు లైంగిక దాడుల గురించి బాండెడ్ లేబర్, బాలకార్మిక మానవ అక్రమ రవాణా, గంజాయి నివారణ, మహిళలపై జరుగు దాడులు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్ టియు హేడ్ కానిస్టేబుల్ ప్రభాకర్, కానిస్టేబుల్ శ్రీనాథ్, ప్రిన్సిపాల్ కష్ణ, ఉపాధ్యాయులు శివశంకర్, యాదగిరి, జగన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గీతా కార్మికునికి గాయాలు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రానికి చెందిన దుర్గం రవి అనే గీతా కార్మికుడు మంగళవారం తాటిచెట్టు మీది నుండి పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాల ప్రకారం రవి గీత వత్తి లో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో తోటి గీతా కార్మికులు రవిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ గీత కార్మికుడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం అధ్యక్షుడు మార్క కొమురయ్య గౌడ్, గౌడ సంఘం సభ్యులు మార్క కుమార్ గౌడ్, మార్క చిన్న మొగిలి గౌడ్, వెంకటేశ్వర్లు గౌడ్, అరెల్లి శంకర్ గౌడ్, బూర రాజగోపాల్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.

ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే జీఎస్ఆర్

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం ధర్మరా వుపేట గ్రామంలో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మంగళవారం హాజరయ్యా రు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ, గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ అమ్మవారి దయ, కరుణ, కటాక్షలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ప్రేమ భావంతో మెలగాలని, ఒకరినొకరు మంచి కోరుకోవాలని అన్నారు.

ఈ దేవాలయం అభివృద్ధికి తన నిధులను ఇస్తానని ఎమ్మెల్యే జీఎస్సార్ హామీ ఇచ్చారు. దేవాలయం ప్రశాంత వాతావరణంలో నిర్మించిన గౌడ సంఘం నాయకులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు ఎమ్మెల్యే కు శాలువాలు కప్పి ఘన సన్మానం చేశారు.

ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయిపాపన్న : దాస్యం







నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీక అని బీఆర్ఎస్ పార్టీ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్సీ, మాజీ మంత్రివర్యులు బస్వరాజు సారయ్య గారితో కలిసి ఆయన సర్దార్ సర్వాయిపాపన్న వర్ధంతి కార్యక్రమాన్ని బాలసముద్రం పార్టీ ఆఫీసు కార్యాలయంలో నిర్వహించి, చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతిని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అధికారికంగా నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. కుల, మతాల వివక్ష లేకుండా అన్నివర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం దక్కాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటికాలంలోనే పాపన్నగౌడ్ పోరాడడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, కుడా మాజీ చైర్మన్లు సుందర్‌రాజ్‌యాదవ్, మర్రి యాదవరెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా కో-ఆర్డినేటర్ లలితాయాదవ్, పులి రజినీకాంత్, నయీమొద్దీన్, జానకి రాములు, సుహాస్, కోటేశ్వర్, సదాంత్, చందర్, సుగుణాకర్ రెడ్డి, ఖలీల్, పరుశురాములు, వీరేందర్, రాంమ్మూర్తి, శ్రీధర్, రఘు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : సర్వాయి పాపన్న మహారాజ్ చరిత్రను ప్రభుత్వం పాఠ్యపుస్తకాల్లో చేర్చి భావితరాలకు ఆయన జీవితాన్ని అందించాలని జైగౌడ్ ఉద్యమ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూనూరు రాకేష్‌గౌడ్ అన్నారు. మండలంలోని సిద్దాపూర్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి వేడుకలను పురస్కారించుకొని పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపన్న చిత్రపటాన్ని పార్లమెంటులో పెట్టాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జై గౌడ్ యూత్ నాయకులు ముంజ రాజుగౌడ్, వినయ్‌గౌడ్, అన్వేష్‌గౌడ్, దిలీప్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామంలోని సర్దార్ సర్వాయి పాపన్న వేడుకలను తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పట్టాపురం ఏకాంతం ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం మండల అధ్యక్షులు రంగు జనార్దన్, రంగు కుమార్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాల్య వెంకటరాజు, తెలంగాణ గౌడ సంఘం మండల ప్రధాన కార్యదర్శి, అన్నారం షరీఫ్ గ్రామ సొసైటీ అధ్యక్షులు గాడిపెల్లి శేషయ్య, ఉపాధ్యక్షులు మోటపోతుల సుదర్శన్, జనగాం రమేష్, ఈరగాని రాములు, బత్తిని జలంధర్, దీకొండ సోమన్న, ఆకుల కుమారస్వామి, బత్తిని రమేష్, మోటపోతుల కిరణ్, గాడి పెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

అబద్ధాలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

- పెద్దపల్లి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్



నవతెలంగాణ-మల్హర్‌రావు

అబద్ధాలతో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైయిందని మాజీమంత్రి, పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్,పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధుకర్ ఆరోపించారు. ఈ సందర్భంగా మాట్లాడారు రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మంథని నియోజకవర్గం పరిధిలోని కాటారం, మలహర్ రావు,మహముత్తరం మండలాల్లోని ముఖ్య నాయకులు, కార్యకర్తల తో సన్నాహక సమావేశంలో పాల్గొని దిశానిర్దేశం చేసినట్లుగా తెలిపారు. గడిచిన ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులను నిరాశ, నిస్పృహకు గురి చేశాయన్నారు. కార్యకర్తలు ఎలాంటి ఆందోళన చెందే ప్రసక్తి లేదని, బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీ ఇలాంటి ఎన్నో ఒడిదులుకలను ఎదుర్కొని తెలంగాణ తెచ్చిన పార్టీ ఎన్నికల ఫలితాలు ప్రజలను నిర్వహించినవి మనం వాటిని స్వాగతించాలన్నారు. తెలంగాణ రాకముందు ఎలాంటి పరిస్థితి ఉన్నది. కెసిఆర్ 10 సంవత్సరాల పాలనలో సంక్షేమం, అభివద్ధి దేశంలో ఏ రాష్ట్రంలో జరగనంతగా చేసింది ప్రజలకు తెలుసన్నారు.తెలంగాణ రాకముందు 60 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ టీడీపీ పాలకుల పాలనలో ప్రజల ఇబ్బందులు పడ్డారన్నారు. సాగునీళ్లు ఉచిత కరెంటు ఆనాటి ముఖ్యమంత్రులు తలుచుకుంటే ఇవ్వలేరా కానీ ఎందుకు ఇవ్వలేదు కేసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఎందుకు సాధ్యమైందో ప్రజలు గమనించాలన్నారు. గోదావరి నీళ్లు సముద్రంలో కలుస్తున్న చూస్తూ ఉన్నారు తప్ప.. వాటిని ఒడిసిపట్టి వ్యవసాయానికి సాగు నీళ్లు ఇచ్చి సస్యశ్యామలం చేయాలని ఆనాటి కాంగ్రెస్ పార్టీ నాయకులకు సోయీ ఎందుకు లేదని ప్రశ్నించారు.కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక కాలేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి, నీళ్ళు ను. ఒడిసి పట్టి రైతులకు ఇచ్చింది నిజం కాదాన్నారు.కాంగ్రెస్ పార్టీ మంత్రులు ముఖ్యమంత్రి స్వయంగా రైతు బంధు అడిగితే చెప్పు తీసి కొడతా అనడం సరికాదన్నారు.కెసిఆర్ పాలనలో రైతులకు అందిన నీళ్లు.. కాంగ్రెస్ పార్టీ పాలన నీళ్లు ఎందుకు రావడం లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆచారణ యోగ్యం కానీ హామీలను నమ్మి ప్రజలు ఓటువేసి, మోసపోయి గోసపడుతున్నారని పేర్కొన్నారు.

పార్లమెంట్ ఎలక్షన్లు కాంగ్రెస్ పార్టీ ఓటు వేస్తే మేము ఏం చేసినా నడుస్తుంది మాకే ప్రజలు ఓటేశారు. రేపు 6 హామీల విషయంలో ఎన్నికల తర్వాత అమలు చేసిన చేయకున్న మా ప్రభుత్వం నడుస్తుందని కాంగ్రెస్ పార్టీ ఉద్దేశమని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో మళ్ళీ రాష్ట్రం 10 సంవత్సరాల వెనక్కి వెళ్ళడం ఖాయమన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు భారీ వర్షాలకు వరదా ద్వారా ఒక పిల్లర్ కుంగిపోయింది దానికి కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం కూలిపోయిందని, అసత్య ప్రచారం చేయడం విడ్డురంగా ఉందన్నారు. రైతుబంధు, రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు. రైతుబంధు కోసం కేసీఆర్ వేస్తామన్న రూ.7,500 కోట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టుల బిల్లులు చెల్లించని ఆరోపించారు.తనను ఎంపీగా గెలిపోయిస్తే గెలిచేది మాత్రం పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలేన్నారు.

పుట్ట మధూకర్ మాట్లా డుతూ అబద్దాలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కేన పార్టీ కాంగ్రెస్ పార్టీ.పూర్తిగా తుంగలో తొక్కి ఇవ్వని వాటిని కూడా ఇచ్చిన అని చెప్పుకుంటున్నారు.గ్యాస్ సిలిండర్ సబ్సిడీపై ఎలాంటి క్లారిటీ లేదని200 యూనిట్ కరెంట్ అందరికీ వర్తించలేదు. ఉచిత బస్సుతో కళాశాల విద్యార్థులు మహిళలు ఇబ్బంది పడుతున్నారమన్నారు.

కెసిఆర్ పాలనలో రైతన్నలకు ప్రజలకు 24 కరెంటు ఉండే, కానీ కాంగ్రెస్ హయాంలో కరెంటు కోతలు ఉంటున్నాయన్నారు.గత ప్రభుత్వ కేసీఆర్ పాలన ఇస్తున్న రూ.2000 పెన్షన్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంది వారు ఇచ్చిన రూ.4000 పెన్షన్ ప్రజలకు అందడం లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను ఎగ్గొడదామని చూస్తున్నారు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే తరపున పోరాడుతమన్నారు. ఈ కార్యక్రమంలో తాడిచెర్ల ఎంపిటిసి-1 రావుల కల్పన మొగిలి, పిఏసిఎస్ చైర్మన్ రామారావు,మాజీ జెడ్పిటిసి గోనె శ్రీనివాసరావు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాఘవ రెడ్డి, యూత్ అధ్య5 జాగరి హరీష్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని రెండవసారి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నియమితులైన జాటోతు శ్రీనివాస్‌ను మంగళవారం కాంగ్రెస్ నాయకులు కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ కన్వీనర్ నరకుడు రవీందర్, నాయకులు మాసాని యాకూబ్, జిల్లా కనకయ్య, దండంపెల్లి సైదులు, చర్ల వెంకన్న, తాళ్ల రమేష్, బొట్ల వెంకటేశ్వర్లు, కందికట్ల సైలాబ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమగ్రత క్యాంపుకు ఆర్ట్స్ కళాశాల విద్యార్థిని

నవతెలంగాణ-సుబేదారి



బెంగళూరు విశ్వవిద్యాలయం అసోసియేషన్ విత్ గవర్నమెంట్ ఫస్ట్ గ్రేడ్ కాలేజ్ చెన్నపట్నం, కర్ణాటక ఆధ్వర్యంలో దేశంలోని వివిధ రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలను, విద్యార్థులలో దాగి ఉన్నవివిధ కళలను వెలికి తీసే నిమిత్తం నిర్వహించినటువంటి జాతీయ సమగ్రత క్యాంపుకు ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థిని పి.మనస్విత (బిఏ ఫైనల్ ఇయర్), మార్చి 22 నుండి 28 వరకు కర్ణాటకలోని బెంగళూరు విశ్వవిద్యాలయంలోని జాతీయ సమగ్రత క్యాంపుకు ఎంపికై హాజరైనందుకు కళాశాల ప్రిన్సిపల్, ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ పుల్లా రమేష్ మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఎస్.శ్రీదేవి, డాక్టర్ మాదాసి కనకయ్య, చందులాల్, డాక్టర్ డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

'సరస్వతి' శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ పట్టణంలోని సరస్వతి నవోదయ గురుకులం కోచింగ్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొవాలని న్యాయవాది, కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్యా తిరుమల్ చౌహాన్ అన్నారు. సరస్వతి నవోదయ కోచింగ్ సెంటర్‌లో కోచింగ్ తీసుకున్న విద్యార్థి రాపాక మధు నవోదయ సీటు సాధించిన సందర్భంగా మధును తిరుమల్ చౌహాన్, కోచింగ్ సెంటర్ నిర్వాహకులు బాదావత్ రవీందర్ తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రారంభించిన మొదటి సంవత్సరం లోనే అత్యుత్తమ ఫలితాలు సాధించుటలో కషి చేసిన సరస్వతి కోచింగ్ సెంటర్ యాజమాన్యంను,అధ్యాపక బందంను ప్రశంసించారు. స్థానిక, పరిసర గ్రామాల విద్యార్థులు సరస్వతి నవోదయ, గురుకుల కోచింగ్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-ఆత్మకూరు

బుధవారం పెంచికల పెట సబ్ స్టేషన్ లో నీరుకుల్ల 11 కే వి ఫీడెర్ లో ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు మెయింటెయిన్స్ ఉంటుంది. బుధవారం మండలంలోని క కటాక్షాపూర్, హౌజుబుజుర్గ్, నీరు కుళ్ళ గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఆయా గ్రామాల వినియోగదారులు సహకరించగలని విద్యుత్ శాఖ ఎఇ రవికుమార్ కోరారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్ ఇద్దరిపై కేసు నమోదు

నవతెలంగాణ-చిట్యాల

అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేసి డ్రైవర్ ఓనర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన తెలిపిన ప్రకారం మండలంలోని నవాబుపేట గ్రామ శివారులో చలి వాగులో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక ట్రాక్టర్ లోడ్ చేస్తున్న క్రమంలో డ్రైవర్ శనిగరపు ఓదెలు, ఓనర్ కాసగాని కుమారస్వామిల పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

బాధితురాలికి సిరికొండ పరామర్శ

నవతెలంగాణ-గణపురం

కేఎంసి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న గణపురం మండలానికి చెందిన పాసికంటి సూరమ్మను మంగళవారం ఎమ్మెల్సీ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి పరామర్శించారు మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాశికంటి రామకష్ణ తల్లి సూరమ్మ ఆరోగ్యం బాగాలేక ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న మాజీ స్పీకర్ సిరికొండ పరామర్శించి బాధితురాలకు ధైర్యం చెప్పారు

8న మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-గణపురం

ఈనెల 8వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎల్ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సర్వసభ్య సమావేశం కావాటి రజిత రవీందర్ అధ్యక్షతన జరుగుతుందన్నారు ఈ సమావేశానికి మండలంలోని అధికారులు ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు

బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ టికెట్ వంగపల్లికి ఇవ్వాలి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మాదిగజనాభా అధికంగా ఉన్న బి ఆర్ ఎస్ ఎంపీ వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని వంగపల్లి శ్రీనివాస్‌కు కేటాయించాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య మాదిగ డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి పార్టీకి విధేయుడిగా ఉండి మాదిగలను ఏకం చేసిన క్రమశిక్షణ కలిగిన యువనాయకునికి బీఆర్ఎస్ టికెట్ ఇవ్వాలన్నారు. సామాజిక తెలంగాణ లక్ష్యంగా అన్ని జిల్లాలను అనుసంధా నం చేస్తూసాంఘిక సంక్షేమ యూని వర్సిటీ సాధనకోసం సైకిల్‌యాత్ర రథసారధి అన్ని సామాజి క వర్గాల కు సుపరిచి తమైన వంగపల్లి శ్రీనివాస్ కు పార్టీ టికెట్ ఇచ్చి గౌరవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి మేకల ఓంకార్ మాదిగ, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి శిలపాక హరీష్ మాదిగ, భూపాలపల్లి మండల అధ్యక్షులు నేరుపాటి అశోక్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి పసుల కుమార్ మాదిగ, ఉపాధ్యక్షులు పెరికబాబు మాదిగ, పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ది మొసలికన్నీరు : కాంగ్రెస్

నవతెలంగాణ-మహాదేవపూర్‌లో

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ రైతుల సమస్యలను పట్టించుకోలేదని... కానీ నేడు అధికారం పోగానే మాజీ సీఎం కేసీఆర్, రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని డీసీసీ ప్రధాన కార్యదర్శిమతేన్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో ఆరోపించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సమస్యలపై ప్రతిపక్షాలు శాంతియుతంగా నిరసన తెలిపే హక్కులను సైతం బీఆర్ఎస్ ప్రభుత్వం కాలరాసిందన్నారు, ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణలో బీఆర్ఎస్ అప్పులే మిగిలిచ్చిందని విమర్శించారు , కెసిఆర్ కుటుంబ అహంకారానికి ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పారన్నారు,ఇచ్చిన మాటపై నిలబడే సత్తా దమ్ము ఒక కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండల కేంద్రానికి చెందిన అల్లకొండ సారయ్య ఇటీవల మతి చెందగా వారి కుటుంబాన్ని అంబేద్కర్ యువజన సంఘము మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పరామర్శించి 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య జిల్లా సాంస్కృతిక కార్యాదర్శి జన్నే యుగంధర్ జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ మండలం అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ ప్రధాన కార్యదర్శి మ్యాదరి సునీల్ వి సి కె ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ అంబాల అనిల్ కుమార్ నాయకులు గురుకుంట్ల కిరణ్ పుల్ల ప్రతాప్ కట్కూరి శ్రీను పుల్యాల సురేష్ పాముకుంట్ల చందర్ మైదం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్వాయి పాపన్న వర్ధంతి

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న 314వ వర్ధంతి కార్యక్రమం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాపు గౌడ్ ఆధ్వర్యంలోమంగళవారం మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కటకం అశోక్, ఎంపీటీసీ సుధాకర్, ఓబీసీ అధ్యక్షులు పోలు మొండయ్య, సీనియర్ నాయకులు రామారావు, కోట సమ్మయ్య, బుర్రి శివరాజ్, కేశవారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మోతె సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.